# ముందు మాట

న్యాయమును నెరవేర్చుడని బైబిల్ చెప్పే ఉపదేశం క్రైస్తవులకు వారంతట వారి అవగాహనలో ఎప్పుడూ హృదయపూర్వకంగా ఉండాలి. దేవుని కృప మనకు విడుదల నిస్తుంది. క్రీస్తులోనికి మనల్ని నడిపిస్తుంది. మరియు శాంతి న్యాయము సహృద్భావముల కొరకై మనల్ని జీవింపచేస్తుంది.

ఎల్.డబ్లుయు ఎఫ్ అనే మా సంస్థ స్త్రీ పురుష బేధమేమి పాటించదు. స్త్రీలకు అన్ని రంగములలోను, స్థాయిలలోను సమాన అవకాశాలను ఇస్తుంది. అన్ని కార్యక్రమాలు యిరువురు కలిసే చేస్తారు. దీని నిమిత్తం ఉదాహరణగా చెప్పుకొనేందుకు చరిత్రను ఒకసారి చదువుదాము.

ఎల్ డబ్లుయు ఎఫ్ జండర్ జస్టిస్ పోలసీ 2013 సంవత్సరమునందు ఈ సంస్థ కౌన్సిల్ ద్వారా ఏర్పాటు చేయబడింది. క్రైస్తవసమాజ విశ్వాసయాత్రలో స్త్రీ పురుషులను సమాన దృష్టితో చూచుటకు ఇది ఒక పరికరముగా పనిచేస్తుంది. ఇది ఈ విధంగా వృద్ధి చెందుతూ అనేక సంఘాలకు వ్యాపింపజేసింది.

ఈ విధంగా వృద్ధి చెందుతూ అనేక సంఘాలకు వ్యాపింపజేసింది లూథరన్ అనే సంస్థ ద్వారా క్రైస్తవ వేదాంత పఠన కళాశాలలు, సంబంధిత విధాన శాస్త్ర గ్రంథములు ఏర్పరచబడ్డాయి. క్రీస్తు సేవా పరిచర్య యందు అన్ని కార్యక్రమాలలోను స్త్రీ పురుషులను ఇది సమైఖ్యపరుస్తుంది.



రెవ. మార్టిన్ జంగ్, జనరల్ సెక్రటరీ
ది లూథరన్ వరల్డ్ ఫెడరేషన్

స్త్రీలపై పురుషుల యొక్క దౌర్జన్యాలను వ్యతిరేకించుటకు ఇది కట్టుబడియుంది. స్త్రీలకు నాయకత్వపు స్థాయిలను ఇది గట్టిగా సమర్థిస్తుంది. ఈ సంస్థ స్త్రీల యెడల ఒక ప్రణాళికను కలిగి యుండుట మరొక మైలు రాయిగా శ్లాఘించబడినది.

మార్పుకు సంబంధించిన ఉద్యమాల విషయాలలోను నిర్మాణాది కార్యకలాపాలలోను దీని దైనందిన విధుల జాబితా ఎన్నో అవకాశములకు తెరతీస్తుంది. ఇది ప్రతీ ఒక్కరికి ఒక ఆహ్వానాన్ని యిస్తుంది. ముఖ్యంగా పాష్టర్లకు, వేదాంతులకు నాయ కత్వము చేసే స్త్రీ, పురుషులకు తీర్మానాలను చేయు సభలలో ఈ రెండు లింగములకు సమాన అవకాశము, ప్రజా కార్యములను చేపట్టుట, ప్రణాళికను రూపొందించి అమలు చేయుట ఈ లింగన్యాయమును ఒక మత విశ్వాసంగా చేయాలి.

ఈ విధంగా జండర్ జస్టీస్ సంఘము సభ్యత్వమనే మౌలికమైన హక్కుని మాత్రమే కాక, ప్రజల మధ్యన స్త్రీలు వారి ప్రవచన సందేశాన్ని వినిపించ హక్కు దారులై యున్నారు.

సమానత్వమనే న్యాయమైన సూత్ర ముల మీద ఆధారపడి స్త్రీపురుషులు దేవుని పిలుపును పొందుచున్నప్పుడు కొన్నిసార్లు సంఘములో మరియు సమాజంలో కూడా స్త్రీలు కొన్ని సవాళ్ళను ఎదుర్కొనునపుడు నీకు ఈ ప్రస్తావన కలుగుతుంది.

ఈ సంస్థ 2017 సంవత్సరమునందు దీనియొక్క (500) ఐదు శతాబ్ధాల ఉత్స వాన్ని చేసుకొనుటకు సిద్ధపడుతున్నది. ప్రతీ సంవత్సరపు వేడుక సందర్భముగా స్త్రీ పురుషుల సమాత్వపు సిద్ధాంతము గూర్చి ఇది ప్రకటనలను ప్రచురించింది. సంఘ భవిత మరియు నిర్మాణాదిశాఖలలో దీని యొక్క ప్రాముఖ్యతను గూర్చి మీరు ప్రార్థనాపూర్వకంగా చదివి తెలుసుకోవాలని నేను ఆశిస్తున్నాను. ఈ సిద్ధాంతము దేవుడనుగ్రహించు శక్తికి కలుపబడుతూ సమానత్వపు న్యాయాన్ని స్థాపించవలసి యున్నది.

రెవ. మార్టిన్ జంగ్
జనరల్ సెక్రటరీ
ది లూథరన్ వరల్డ్ ఫెడరేషన్



# స్త్రీ సమన్యాయ మార్గాన కలిసి నడచుట ఒక బోధనాత్మక ప్రయాణం

"ఇశ్రాయేలీ కుమారీ, సరిహద్దు రాళ్ళను పాతించుము, త్రోవచూపు స్తంభములను నిలువబెట్టుము, నీవు వెళ్ళిన రాజమార్గము తట్టు నీ మనస్సు నిలుపుకొనుము, తిరుగుము" (యిర్మీ 31:21)

స్త్రీ పురుష సమానత్వమును ఈ సిద్ధాంత మును ఎల్ డబ్ల్యు ఎఫ్ బోధిస్తుంది. దీని ద్వారా మన ఆలోచనా దృక్పథం విశాల పరచబడుతుంది. ఎలా నేర్చుకోవాలి, బోధించాలి, సహవాసం చేయాలి, గద్దించాలి, ఒకరి కొరకు ఎలా సహకరించుకోవాలి అనేది మనకు తెలియబడుతుంది. క్రీస్తుని గూర్చిన యాత్రలో ఎలా సమైక్యత చెందిన సమాజంగా రూపుదిద్దుకోవాలో నేర్పుతుంది.

ఈ సిద్ధాంతాన్ని భేషుగా అమలు చేయ టానికి ఈ సంస్థ కొన్ని నిబంధనలను నీతి సూత్రాలను పాటింపచేస్తుంది. ఎన్నో విభిన్న మైన సందర్భాలలో జరిగిన సంఘటనలను గూర్చి తీసుకోవలసిన కార్యాచరణను ఇది అందిస్తుంది. దీనిని చదువుదాము:

"యెహోవా నియమించిన
ధర్మశాస్త్రము యదార్థమైనది. అది
ప్రాణమును తెప్పరిల్ల జేయును.
యెహోవా శాసనము నమ్మదగినది.
అది బుద్ధిహీనులకు జ్ఞానము
పుట్టించును. యెహోవా ఉపదేశములు
నిర్థోషమైనవి. అవి హృదయమును
సంతోషపరుచును. యెహోవా
ఏర్పరచిన ధర్మము నిర్మలమైనది. అది
కన్నులకు వెలుగిచ్చును.
యెహోవాయందైన భయము
పవిత్రమైనది. అది నిత్యము
నిలుచును. యెహోవా న్యాయ విధులు
సత్యమైనవి, అవి కేవలము
న్యాయమైనవి. అవి బంగారు కంటెను
విస్తారమైన మేలిమబంగారు కంటెను
కోరదగినవి. తేనె కంటెను జుంటుతేనె
ధారల కంటెను మధురమైనవి" (కీర్త
19:7-10)

దేవుని న్యాయము మరియు బోధ ఆత్మలను ఉజ్జీవింప చేయును, హృదయాన్ని సంతోషపరచును. తద్వారా స్త్రీ పురుషులు వారి సంబంధాలలో గౌరవాన్ని మరియు సమన్యాయాన్ని స్థాపించుకొంటారు.

ఈ అధ్యాయము రెండు భాగములుగా విభజింపబడినది. జండల్ జస్టీస్ పోలసీ ప్రిన్సిపల్స్ (విధాన సూత్రములు) మరియు జండర్ జస్టీస్ పోలసీ మెథడాలజి (క్రమ పద్ధతిలో విధానము)

సమాజంలో అన్ని స్థాయిలలో ఈ సంస్థ తీసుకొన్న తీర్మానాలు, ప్రణాళికలను అమలు చేసే ఒక నిర్థిష్ట వ్రాత పూర్వకమైన యంత్రాంగం దీనికి వున్నది.

## స్త్రీ సమన్యాయ రాజనీతి సూత్రాలు :

ఈ సిద్ధాంతమునకు కేంద్రంగా పది సూత్రములు ఏర్పరచబడినవి. ఇవి ఈ సమానత్వపు న్యాయమునకు గుండె వంటివి. సంఘము తీసుకొను చర్యలను ఇవి దృష్టిపెట్టి పరీక్షిస్తుంటాయి. మరియు ఆదర్శముగాను లేదా ప్రయాణమును సాగించు మార్గములను నిర్థేశిస్తాయి.

## స్త్రీ సమన్యాయ రాజనీతి విధానం :

పైన తెలిపిన పదిసూత్రములను అమలు చేయుటకు ఈ విధానం సాధనములుగా పని చేస్తుంది. ప్రాదేశిక పరిస్థితులను, సభ్యత్వ సంఘముల ద్వారా ఇది పనిచేస్తుంది. ప్రాదేశిక పరిస్థితులను, సభ్యత్వ సంఘములను పర్యవేక్షించి ఆయా సందర్భములలో పాటించవలసిన పద్దతులను ఇది వివరిస్తుంది.

సభ్యసంఘాలలో నున్న సంబంధిత వర్గాలకు ఈ సంస్థ యొక్క కార్యక్రమాలు మరియు కార్యాచరణ సులభంగా నిర్వహింపబడుటకు, సొంతంగా చేసుకొనుటకు పద్దతులు మరియు సాధనములు వృద్ధి పొందింపబడుతుంటాయి.

వీటిని సంఘములు ఆచరించుట మరియు శిక్షణా శిభిరాలను ఏర్పరచుట, ఒకరి జ్ఞానాన్ని మరొకరితో పంచుకొనుట, అన్యోన్య సహకారము, జతపని వారిగా నడుచుకొనుట ఈ విధానము యొక్క లక్ష్యము.

# లేఖనాత్మక ఆధారం మరియు ఋజువు

"ఆదియందు దేవుడు
భూమ్యాకాశములను సృష్టించెను.
భూమి నిరాకారణముగాను
శూన్యముగాను ఉండెను. చీకటి
అగాధజలముపైన కమ్మియుండెను;
దేవుని ఆత్మజలములపైన అల్లాడు
చుండెను.

దేవుడు తాను చేసినది
యావత్తును చూచినప్పుడు అది
చాలా మంచిదిగా నుండెను" (ఆది
1:1-2 ; 31 ఎ)

ఆదికాండము నందున్న సృష్టివృత్తాంతము, కథలు ఆలోచనలను పుట్టించేవిగా నున్నాయి. అనగా సమస్తమంతయు దేవునిపై ఆధారపడి యుండెనని చెబుతున్నాయి. 2వ అధ్యాయములో స్త్రీ పురుషులయందు మానవత్వమును చాలాసార్లు చూపిస్తున్నాయి. కాని కాని దేవునికి మరియు సృష్టికి అతి ముఖ్యమైన తేడా వుందని మరియు అది మగవానికి స్త్రీకి మధ్య తేడా లేదని మనము అర్థాన్ని తీసుకోవచ్చు. సృష్టికి సంబంధించి ప్రధానమైన వేదాంత సంబంధమేమంటే సృష్టి అంతయు దేవునిపై ఆధారపడియున్నది. ఈ ముఖ్యమైన తేడా ప్రేమగా వర్ణించబడినది. కాని స్త్రీని లేదా పురుషుని గూర్చి యిది వర్ణించుటలేదు. కాని ఈ అధ్యాయము లోని కొన్ని వాక్యాలను స్త్రీకి మరియు పురుషునికి గల విబేధమును తెలుపుచు కొంతమంది సేవకులు కొన్ని సందర్భాలలో చదివి వినిపిస్తారు. స్త్రీ పురుషునికి లోబడియుండాలి లేదా పురుషుని కన్నా తక్కువ స్థితి ఏర్పరచబడినదని చెబుతారు. కాని ఈ వాదము సరికాదని అవగాహన చేసుకోవాలి.

సమానత్వము గూర్చి ఆది. 1:27 లో దేవుడు ప్రతీవానిని సమానముగా సృష్టించెను. స్త్రీ పురుషులనిద్దరిని సృష్టిని పాలించు వారిగా చేసెను. వీరిద్దరి ద్వారా మానవ జాతి సంక్రమించునని తెలియబడింది.

ఇదే ప్రస్తావనలో ప్రేమ మరియు శ్రద్ధను గూర్చి వివరించబడింది. ఇద్దరికి వారి వారి బాధ్యతలను తెలుపుతూ మనస్సుకు హత్తుకొనుట (కౌగిలించుకొను) మొదలగునవి అన్నియు దేవుని కళ్ళముందు లేదా ఆయన సన్నిధిలో వుండాలని గ్రహించాలి. వీరిద్దరు సమస్త సృష్టిని పాలించు వారు మాత్రమే కాక ఒకరికి ఒకరు బాధ్యులుగా నుండాలని దేవుడు సందేశాన్ని యిచ్చాడు.

"దేవుడు – మన స్వరూపమందు
మన పోలిక చొప్పున నరులను
చేయుదుము; వారు సముద్రపు
చేపలను, ఆకాశ పక్షులను, పశు
వులను, సమస్త భూమిని, భూమి
మీద ప్రాకు ప్రతి జంతువును
ఏలుదురు గాకనియు పలికెను".
"దేవుడు తన స్వరూపమందు నరుని
సృజించెను; దేవుని స్వరూపమందు
వారిని సృజించెను; స్త్రీని గాను
పరుషునిగాను వారిని సృజించెను"
(ఆది 1:26,27)

ఒక సమైక్యతను ఇచ్చుట పరిశుద్ధ లేఖన ములు మనకు అందిస్తున్నవి. సువార్తలను మనం చూస్తే స్త్రీలతో యేసు ఎలా వ్యవహారిం చాడో తేడాగా కనబడుతుంది. దేవుని వాక్యము జనులందరికి జీవము నిచ్చునది – పరుషులకు మరియు స్త్రీలకు మనము సమాన ధర్మము, న్యామము కలిగిన సమాజము. బాప్తీస్మము ద్వారా మీరందరును ఏకత్వము కలిగి ఆచరించపవలెనని మనకు ఉపదేశమీయబడినది. గలతీ 3:27, 28 నందు మనం చూస్తాము.

క్రీస్తు నందు బాప్తీస్మము పొందిన మీరందరు క్రీస్తు అనే వస్త్రమును ధరించుకొన్నారు. కనుక ఇకముందు యూదుడని మరియు గ్రీసు దేశస్తుడని, బానిసయని లేదా స్వతంత్రుడని, పురుషుడని లేదా స్త్రీయని ఏ తేడాయు లేదు. ఏలయనగా మనమందరము క్రీస్తు నందు ఏకముగా నున్నాము.



స్త్రీ పురుష సంబంధాలలో బైబిల్ మరియు వేదాంత విశ్లేషణల ద్వారా మనము రూపాంతరము చెందుతూ సమానులుగా జీవించాలి. అరిగిపోయిన పాత మాటలు, స్త్రీలొంగి, విధేయురాలిగా నుండాలనే మాటలు దేవుడు వారికనుగ్రహించిన గౌరవానికి మరియు సమైక్యతా భావానికి విరుద్ధము, విఘాతము. మన సమాజము విశ్వాసము మరియు నిరీక్షణయను యాత్రను సాగించాలి. జీవము నిచ్చు మరియు జీవ మును స్థిరపరచు విధానముల ద్వారా పరిశుద్ధాత్ముడు మనకు విడుదలనిస్తాడు. నిర్ణయాలను తీసుకొనే కౌన్సిల్ సమావేశము నందు యిదియే మా సంస్థకు శాసనములేదా నిబంధన.

## నిబంధన:

అక్టోబరు 2009 నందు కౌన్సిల్ ఈ తీర్మానమును చేసింది.

“ఇది మీలో అలాగే నుండరాదు”. స్త్రీ పురు జాతి మరియు శక్తిపై ఒక విశ్వాసపు ప్రతిస్పందన అనే ఒక అద్యాయము కౌన్సిల్ నందు ఓటింగ్ ద్వారా ఆమోదదింప బడింది.[1] ఇది ఈ సంస్థలో నున్న సంఘము లన్నింటి యందు వృద్ధి పొందినది.

2010 సంవత్సరములలో లూథరన్ వరల్డ్ ఫెడరేషన్ యొక్క 11వ అసెంబ్లీ సమావేశమునందు ఈ క్రిందినీయబడిన రెండు ప్రాముఖ్యమైన తీర్మానాలను రూపొందించింది.

**ఏకత్వసూత్రములు:**

**స్త్రీ పురుష జాతి సమతుల్యము**

ఎల్‌డబ్లుయఫ్ అసెంబ్లీ, కౌన్సిల్, ఆఫీ సర్స్, అన్ని కమిటీలు మరియు కార్యాచరణ సిబ్బంది అన్ని స్థాయిలలో కనీసం 40శాతం మంది స్త్రీలు మరియు కనీసం 40 శాతం మంది పురుషులు వుంటారు.

యౌవనస్థులలో కూడా సమానశాతం మందిగా స్త్రీ పురుషులు ఉండాలనే సూత్రం ఆచరించ బడింది. అన్ని ప్రదేశాలలోను మరియు అన్ని కార్యక్రమాలలోను ఈ సూత్రం మౌలికంగా ఆచరించబడుతుంది.[2] మరియు సభ్యులందరు వారికి సంబంధించిన యితరులయందు ఈ సూత్రాన్ని గౌరవిస్తుంటారు. పాలకవర్గ సభ్యులలో కూడా ఈ సూత్రం అమలు చేయ బడుతుంది.[3]

**స్త్రీ పురుష సమన్యాయం కొరకు తీర్మానము:**

స్వచ్ఛమైన రీతిలో, ఆచరణాత్మకంగా, క్రియాశీలంగా సభ్యసంఘాలన్ని ఈ సిద్ధాం తానికి మరలా ఒకసారి కట్టుబడి సభ్య సంఘాలన్నీ ఈ సిద్ధాంతానికి మరలా ఒకసారి కట్టుబడి కావాలని అసెంబ్లీ నందు ప్రోత్సాహించడమైనది. సంఘజీవితము నందు అన్ని కార్యక్రమాలలో స్త్రీల పాత్ర సమానంగా నుండాలి. ఈ సంస్థయందు మరియు సమాజంలో కూడా ప్రాధాన్యతగా నుండాలి.

స్త్రీలు నాయకత్వానికి చేరుకొనేందుకు సహకరించేలా సభ్యసంఘాలు అవసరమైన చట్టాన్ని తయారు చేసుకోవాలి. క్రమ పద్ధతి విధానాలను అనుసరించాలి. స్త్రీలు అభిషే కించబడాలి. మరియు ఉన్నత వేదాంత విద్యను అభ్యసించాలి.

ఏ సంఘములు స్త్రీలను అభిషేకించవో వారు అ సిద్ధాంతమును వ్యతిరేకిస్తున్నట్లు భావిస్తాము. దేవుడు స్త్రీలను సమర్పించు కోమని యిచ్చునట్టి పిలుపును వారు అడ్డు కొంటున్నారు. దేవుడు స్త్రీలకు యిచ్చిన తలాంతులను వారు అడ్డుకొంటున్నందుకు సంఘమునకు వాటిల్లే నష్టాన్ని, దుఃఖాన్ని గురించి విచారపడతాము.

ప్రతీసంఘము స్త్రీ మరియు పురుషుల జాబితాను తయారు చేయాలని, దేవుడు ఎవరెవరిని ఎలా వాడుకొంటున్నాడో నివే దించాలని మరియు అచేతనంగా నున్న పరిస్థితియైతే ప్రోత్సాహకరమని చివరికి సినడుస్థాయి మరియు న్యాయవారస్థాయి కిస్త్రీలను చేర్చాలని మేము కార్యచరణగా తీసుకొంటాము.

ఒక స్పష్టమైన కార్యాకరణ పథకం ద్వారా లింగ బేధమును నిర్మూలించి, సమా నత్వమును వృద్ధిచేయుమని నిర్దేశిస్తాము. అన్ని స్థాయిలలోనూ, యిది జరగాలి. ఇది

1. www.lutheranworld.org/content/resource-it-will-not-be-so-among-you-faith-reflection-gender-and-power

2. (ఈ ప్రధాన సిద్ధాంతము కొన్నిసార్లు పాటించబడడం లేదు. మరియు సవా ళ్ళను ఎదుర్కొంటుంది. ఈ విషయాన్ని కౌన్సిల్ త్రోసిపుచ్చలేదు. అంగీకరిం చింది. ఇది ఎక్కడెక్కడ లోటుగా వున్నదో వాటిని గుర్తించి ఈ పరిస్థితిని పరిష్క రించుకోవడానికి అవసరమైన ప్రణాళి కను వేసుకోవాలి)

3. “మా అనుదిన ఆహారము మాకీయుము” – అఫీషియల్ రిపోర్ట్, ఎల్.డబ్లుయుఎఫ్ 11వ అసెంబ్లీ, స్టట్‌గార్డ్, జర్మనీ 20–27 జూలై 2010 (జెనివా ది లూథరన్ వరల్డ్ ఫెడరేషన్, 2010

సెక్రటేరియట్‌కు ఒక నిబంధన – తప్పుని సరిగా అమలు చేయాలి. కౌన్సిల్ వారి మార్గదర్శకాలను యివ్వాలని కూడా నిబంధన క్రైస్తవ సంఘమునందు స్త్రీలు నాయకులుగాను, అభిషిక్తులుగాను బిష ప్లుగాను మరియు అధినాయకులు (ప్రెసి డెంట్లు) గాను వృద్ధికావాలని నిర్ధేశిస్తాము. గృహహింసలో స్త్రీలు బలికావడాన్ని తీవ్రంగా పరిగణిస్తాము. క్షేమంగా నడుచు టకు, సరియైన రీతిగా ప్రతీ ఒక్కరు మర్యాదపొందాలి, వ్యవహరింపబడాలనే హక్కు ప్రతి మనిషికి వుంది. మా అసెంబ్లీ నందు యౌవ్వనస్థులలో సమానశాంతం వుండడం లేదు. దీనికొరకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తాము.[4]

బోగాటా అనునగరం, కొలంబియా దేశం 2012 సంవత్సరమున జరిగిన సమావేశంలో 2013 సం॥ జూన్‌లో జెనివాలో జరుగబోయే సమావేశంలో ఆమో దింప చేయుటకు తీర్మానాన్ని చేయమని మా కౌన్సిల్ ఆఫీసు వారిని కోరింది. దీనిని ప్రవేశపెట్టగా 2013 నందు సమావేశంలో ఆమోదాన్ని పొందింది.

4) అదే మూలం 56వ పేజీ

## నిర్వచనము:

మా పోలసీ స్త్రీ పురుష జాతి సమానత్వం సాధించుటకు కొన్ని సూత్రములతో ఒక ప్రతి పత్తిని రూపొందించింది.

స్త్రీ పురుష సమానత్వం అంటే స్త్రీలు మరియు పురుషులు వారి ఆత్మాభిమానం, ఆత్మగౌరవం కోల్పోకుండా రక్షణ మరియు వృద్ధికారకాలు వుండాలి. నరులు దేవుని స్వరూపంలో సృజించబడ్డారు. సృష్టియెడల యిద్దరికి పరస్పరంగా బాధ్యతలున్నాయి. సమానత్వ న్యాయములో స్త్రీ పురుషుల సంబంధాలలో యిద్దరికి హక్కులుండాలి. వ్యవస్థాపరమైన, సాంస్కృతికమైన ఉమ్మడి కుటుంబాలపరంగా నున్న పురుషుల ఆధి కృతను తీసివేయాలి. విచక్షణ యుండరాదు. దీనివలన కలుగు హింసను పారద్రోలాలి.

## సమానత్వన్యామము: సమభక్త దర్శనం

దేవుని కృపద్వారా విడుదల పొందిన
క్రీస్తులో జీవించుచున్న మనము
శాంతి, న్యాయము మరియు
సామరస్యపు ప్రపంచ ము కొరకు
కృషి చేయాలి.[5]

5 LWF Strategy 2012-2017,9 at www.lutheranworld.org/content/core-lwf-documents



అన్యాయాలను, హింసను ఎదిరించుటకు, రూపాంతరమైన సమానత్వమును సాధించుటకు, సమాజము మంచితనముతో జీవించుటకు, స్త్రీ పురుష సంబంధాలు వృద్ధిగావించుటకు మానవులందరు వృద్ధి గావింపబడుటకు సంఘము దేవుని పిలుపును అందుకొన్నది.

సంఘస్థులు ఆత్మీయ యాత్రలో పాలు పంచుకోవాలి. దేవుని కృపయనే సువార్త ద్వారా పోషించబడాలి. బాప్తీస్మములు పుచ్చుకొనుట మరియు యిచ్చుటను చేయాలి మరియు ఇతరులతోను పరిశుద్ధమైన దేవుని సంస్కారములోను జీవించాలి. మనలో విభేదాలున్నప్పటికీ వాటికి విభిన్న అర్థాలు వుంటాయి. దేవుడు మనకిచ్చిన తలాంతులు విభిన్న రకాలు. ఒకటి మరొకదాని కన్నా, శ్రేష్టమైనది కాదు, పోల్చరాదు. ఇలాంటి విభిన్నతలు అసమానతులు కావు.

స్త్రీ పురుష జాతి దృక్పదం సంబంధాల పూర్వకమైనది. సామాజిక వర్గాలలో ఒక దానితో మరొకటి అనుబంధమౌతుంది. శాఖలపరంగా చూస్తే గుర్తింపు అనే అంశాలు విచక్షణకు తావునిస్తుంది. లింగ బేధము, జాతిబేధము, ప్రాదేశిక బేధము, వయస్సు బేధము, శక్తి హీనత మరియు వర్గములు ఒకదానికొకటి సంబంధించి యుంటాయి. అదికులైన వారు మరియు శక్తి హీనులకు సంబంధించిన విశ్లేషణ వేరే అంశంగా పరిశీలించాలి. విబేధాలను పరిష్కరించుకొనే సాధకాలు ఎప్పుడూ వుంటాయి. వీటిని సంస్థలు కూడా పరిష్కరిస్తుండాలి.

మానవ సంబంధాలు మరియు వ్యవస్థలు ఎల్లప్పుడూ న్యాయాన్ని అందించే వ్యవస్థల ద్వారా పరిరక్షించబడుతుంటాయి. అంతర్జాతీయ లేదా ప్రపంచ వ్యవస్థలున్నాయి. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ ఒక ఉదాహరణ. ఇది ఎన్నో సంస్థల ద్వారా ప్రపంచానికి న్యాయం అందించడానికి కృషి చేస్తుంది. దీనికున్న లక్ష్యము లాంటిదే మా సంస్థకు కూడా వున్నది. విశ్వాసము మీద ఆధారపడిన సంఘములు కొన్నిసార్లు లేఖనము మరియు వేదాంత అవగాహనకు వ్యతిరేకమవుతుంటాయి. వాక్యము నందు న్యాయము గూర్చి వివరించబడింది. అయితే కొన్ని వాస్తవాలకు కొన్ని సందర్భాలకు కొందరు సరిగా అన్వయించలేరు. మానవ హక్కులు అనే దృక్పదం మరియు వేదాంత దృక్పదాలనడుమ విబేధములను పరిష్కరించుట కొంత కష్టమే అయినా వాటికి సంబంధించి కూడా సాధనము లున్నాయి.

అన్ని కార్యక్రమములయందు, వ్యవస్థల యందు స్త్రీ పురుషులను సమానంగా ప్రవహింపజేయుట, నియమించుట, నడిపించుట మా సంస్థ యొక్క ప్రధాన సూత్రములు. ఇందుకు మా మెథడాలజీ ఎల్లప్పుడు అన్న విధాల కృషి చేస్తుంది.

**నిర్ధారించుట:**

స్త్రీ పురుష జాతి సమానత్వము నిర్ధారించుటకు ఒక ప్రామాణికత అన్ని ప్రశ్నలకలో ఒక సారాంశముగా మనకు ఎదురౌతుంది. హద్దులలో నుండే అంశమును గూర్చి స్త్రీలను హింసించుట సరియైన విచక్షణయా?

సమానత అను అంశమును గూర్చి మనుష్యుల వైఖరులలో మరియు వ్యవస్థలలో మార్పులు సంభవిస్తున్నాయి. కొన్నింటిని ఈక్రిందిన పేర్కొన్నాను.

- **హానిలేని పద్ధతి:-** హింస, ప్రాణము కోల్పోవుట లేదా శక్తి - ఎటువంటి సామాజిక పరమైన, మతపరమైన ఆధికృత లేకుండా నిర్వచనం కలిగియుండాలి.
- **సూచికల వివరణ:-** సంఖ్యాపరంగా స్త్రీలు పురుషులు సమాన శాతం వుండాలి. వారుచేసే సేవలు లేదా క్రియలలో సమాన శక్తి వుండాలి.
- **సమానపాత్ర:-** నాయకత్వము, నిర్ణయాలు చేసే విషయాలలో సంఖ్యాపరంగా మరియు శక్తి పరంగా సమాన పాత్రలను యిరువురు పోషించాలి.

- వనరుల వినియోగం విషయంలో సమానమైన అవకాశములు యిరువురికి వుండాలి.
- యు.ఎన్.ఓ. మరియు మానవహక్కుల సంఘాల ప్రామాణికతలను అన్ని ఒప్పందాలలో పాటించాలి.

పైన చెప్పిన దానిలో ప్రతీసందర్భంలో అభిప్రాయాలు వాస్తవాలను బట్టి మార్పులను సూచించాలి. వృద్ధిని సాధించాలి. న్యాయము నిరంతరాయంగా ముందుకు సాగాలి.

## గమ్యము: –

సమానత్వ న్యాయాన్ని సాధించుటకు సంఘముల యందు ఏకత్వమును రూపొందించుటకు మా సంస్థ కొన్ని రాజకీయ పరమైన ఉద్ధేశాలను మరియు సాధనములను ఏర్పరచుకోవాలని ఆశిస్తుంది. న్యాయమును మరియు గౌరవాన్ని వృద్ధి గావించుటకు సందర్భానుసారమైన పరిష్కారములను పరిగణిస్తుంది. సంఘము అవగాహనలోను, సభ్యసంఘములలోను సంఘ శాఖలయందు, వ్యవస్థలు మరియు సంస్థలలోను సమానత్వమును వృద్ధిగావించుటకు వీటిని సాధనములుగా ఎంపిక చేసుకొంటుంది.

## ఉద్ధేశము: ఎందుకు సమానత్వపు విధానము?

సృజనాత్మకమైన ప్రేరణలను జనియింపజేయుటకే దాని ఉద్ధేశము, సామాజిక విలువలు, పరిస్థితులు, విధానాలు శక్తి సంబంధాలు మరియు నూతన కార్యచరణములు మానవజాతికి మేలైన విధంగా రూపొందాలని మా సంస్థ ఆకాంక్ష.

- సమానత్వపు న్యాయమును అమలు చేయుటకు మా సంస్థ సమర్పించుకొన్నది. మా విధానము యొక్క మార్గదర్శకాలను ఆ విధంగా గుర్తించాలి.

- సమానత్వపు న్యాయమును సాధించు ప్రక్రియ కృషియందు సంఘము ఎదుర్కొంటున్న సవాళ్ళకు పరిష్కార సభ్యులందరు వారంతటవారు పాలుపంచుకొని స్వయంపాత్ర పోషించాలి.

- సంఘకార్యక్రమమునందు, నిర్ణయాలు తీసుకొను సమావేశములయందు, వేదాంత విద్యాభ్యాస అవకాశములకు, ఆయారంగాలలో జరుగుచున్న అసమానతలను గూర్చి విశ్లేషిస్తూ సంఘ జీవితంలో పాలు పంచుకోవాలి.

- స్త్రీ పురుషుల మధ్య సంభాషణలను ప్రోత్సహించాలి. సాంప్రదాయంకంగా వారే జీవితాన్ని జీవించారో వాటిని ఆలోచించడం, సమాజ పరిస్థితులను ప్రదర్శించడం, సాంస్కృతిక పరమైన అంశాలను దాటి పురోగమించిన విషయాలను పరికించుకోవడం, వారి ప్రతిభలను చాటుకోవడము, సేవా తత్పరత యెడల ఆసక్తిని చూపించడం వంటి వాటిని ప్రోత్సహించాలి.

- పరిశుద్ధ గ్రంధ వాక్యములపై వ్యాఖ్యానాలు, భాష్యములు చేయడము క్రొత్త భావాలకొరకై అన్వేషించడం, స్త్రీల మరియు పురుషుల పాత్రలను సూచించడం, వారికి బాధ్యతలను ఒప్పుచెప్పడము వంటి వాటిని సంఘ నాయకులు ప్రోత్సాహించాలి. మతపరమైన మరియు లౌకిక పరమైన నాయకులతో సమానత న్యాయం కొరకు కృషి చేసే అవకాశం సంఘ పాష్టర్లకు వున్నది.

## ఎల్ డబ్ల్యు ఎఫ్ సమష్టి కొరకు ఏ రాజనీతి ఉపకరిస్తుంది?

రాజనీతి అనగా విలువలను, దర్శనాన్ని, గమ్యాన్ని గూర్చి వివరించేది మరియు నిర్దేశాన్ని సమానత్వ న్యాయం

గూర్చి అమలు చేయిస్తుంది. దీని యొక్క లక్ష్యాల నన్నింటిని లిఖితంగా, ఒక నిబంధనా చట్టంగా చూపిస్తుంది.

సంఘమునందు విభిన్న స్థాయిలలో రాజకీయ కార్యాలుంటాయి. మరియు కౌన్సిల్ పరస్పరము ఏకత్తమైయుండి, ఒకే బాధ్యతకు కట్టుబడియుండి సభ్య సంఘములన్నింటిని పరిపాలిస్తాయి.

దీని చట్టము ప్రకారం స్వయం అధికారమైన సభ్యసంఘాలన్నీ ఎటువంటి వారసత్వము ప్రతిష్ట లేకుండా సాంప్రదాయం లేకుండా నడుస్తాయని ఇది స్పష్టంగా పేర్కొన్నది.

బాధ్యతలు లేదా విధులు ద్వార పొందిన స్వతంత్రతో నుండును. చట్టంలోని ఆర్టికల్ 3 ప్రకారం "స్వభావము మరియు విధులు" అని సభ్య సంఘాలలో దేవుని వాక్యమునకు అంగీకారం ప్రకటిస్తాయి. ప్రసంగవేదిక మరియు బలిపీఠము పై ఏకస్వరూపాన్ని చూపిస్తాయి. ఇంకా లూథరన్ వరల్డ్ ఫెడరేషన్ అంటే------

యేసుక్రీస్తు సువార్తకు ఉమ్మడి లేదా సమైక్యమైన సాక్ష్యాన్ని అందిస్తాయి.

ప్రపంచవ్యాప్తంగా నున్న సభ్య సంఘాలన్నీ మానవుల అవసరతలను, శాంతి పెంపుదలను, మానవహక్కులు, సామాజిక మరియు ఆర్థిక న్యాయం, దేవుని సృష్టి యెడల శ్రద్ధ, వనరులను పంచుకోవడం వీటి బాధ్యతగా పరిగణిస్తాయి.

స్వయం అవగాహన యిచ్చు సహకార విద్యావిధానం, సభ్య సంఘాల సంస్కారాన్ని వృద్ధి చేస్తుంది.

విభిన్నమైన స్థాయిలలో, స్పష్టమైన విధులతో పైన వివరించిన వాటినన్నింటిని విశ్లేషణాత్మకంగా సంఘాన్ని నడిపిస్తాము.

## కౌన్సిల్ తీర్మానములు:

2013 సంగనందు జరిగిన కౌన్సిల్ సమావేశములలో ఓటింగ్ చేయబడినవి.

అన్ని సంఘములలోను ఎల్ డబ్లుయు ఎఫ్ యొక్క స్త్రీ సమానత్వపు సిద్ధాంతానికి కట్టుబడి సంస్థచేయు అన్ని విధివిధానాలు అమలు పరచబడాలి.

సంస్థయొక్క మెథడాలజీని ప్రాదేశిక సందర్భాలు మరియు అవసరతలు అన్ని సభ్య సంఘాలు అమలు పరచాలి.

ఈ విధానాలు ఎలా అమలుజరిగి వృద్ధి పొందింపబడుతున్నాయో తెలిపే నివేదికను యివ్వమని కౌన్సిల్ జనరల్ సెక్రటరీకి విజ్ఞప్తి చేయాలి.

## విధుల స్థాయిలు:

విధాన అమలు కార్యక్రమంలో ఎల్ డబ్ల్యు ఎఫ్ రాజ్యాంగ చట్టమును అనురిస్తూ

**అసెంబ్లీ, కౌన్సిల్ మరియు అధికారలు సమావేశము:**

- అందరికీ సంబంధించిన మార్గదర్శకాలను విధాన పూర్వకంగా అమలు చేస్తూ, కమ్యూనియన్ ఆఫీసు కార్యక్రమాన్ని నిర్వహించాలి. పరిపాలక వర్గాలు విధానాలలో యిమిడియున్న అంశాల్ని ఎంపిక చేయుట, స్త్రీ పురుషులను గూర్చి నిర్ణయాలు తీసుకొనుట, వ్యవస్థీకృత నిర్మాణం మరియు కార్యక్రమాల పనితీరును సమానత్వపు న్యాయానికి అనుగుణంగా వుండేటట్లు చేయాలి.

**కమ్యూనియన్ ఆఫీసు, దీని కార్యక్రమాలు, ప్రణాళికలు మరియు గ్రామీణ కార్యక్రమాలు**

- పరిచర్యను మదింపు చేసుకొని ఎక్కడెక్కడైతే సాధ్యమో అక్కడ విధానాన్ని అన్వయింపచేస్తూ వృద్ధి చేయాలి. అవగాహన కార్యక్రమాలను, ప్రతిభలను పెంపొందించుట, ఒకరిని ఒక

రితో జత చేస్తూ న్యాయాన్ని సాధిం చేందుకు కృషిచేయాలి. ఒక పద్ధతి ప్రకారం వ్యవస్థా పూర్వకం పర్య వేక్షణలు చేయాలి. చేసే కార్యక్రమా లలో మరియు ఆఫీసు సిబ్బందిలో స్త్రీ పురుష సమానత్వాలను పాటించేటట్లు శ్రద్ధ తీసుకోవాలి.

**సభ్యత్వ సంఘాలు:**

- ఆమోదించబడిన తీర్మానాలను, నిర్ణ యాలను అసెంబ్లీ మరియు కౌన్సిల్ స్థాయాలలో అమలుపరచాలి. అన్యోన్య బాధ్యతను అధికారులందరూ విధిగా పాటించాలి. ప్రాదేశిక సందర్భాలను ప్రత్యేక దృష్టితో శ్రద్ధతో పరికించి పరిష్కారాలను యివ్వాలి.

ప్రతీ సభ్య సంఘము దాని ప్రాదేశికత మరియు వాస్తవ పరిస్థితులు అధినాయ కత్వంచే గౌరవించబడాలి. సభ్య సంఘాలు పొందే అన్యోన్య సహకారములు, అన్యోన్య బాధ్యతలలో యితరులను ఎంపిక చేసుకొన వచ్చు. దీనికి మంచి అనుసరణ, పొందు పరుచుకొనుట, సందర్భాల అనుసారంగా తీసుకొనే నిర్ణయాలు అవసరమూయున్నవి.

**ప్రాదేశిక భావాలు:**

- రూపాంతర ప్రక్రియకు తోడ్పడు భావాలు, అనుభవాలు ద్వారా సమా నత న్యాయం సాధించడానికి అవకాశా లను యివ్వాలి.

ఆమోదించబడిన చట్టము సాధన ములు, విధానములు బాద్యతగా అమలు పరచబడుటకు ఆయా ప్రదేశాలు ఇతర సంఘాల సహకారాలతో సభలను నిర్వ హిస్తాయి. ఆయా ప్రదేశాలకు సంబంధిం చిన వ్యవహారాలు, సమానత్వపు సిద్ధాం తానికి న్యాయం చేకూర్చేలా పొందుపరచ బడాలి.



# ఎల్.డబ్ల్యు ఎఫ్ స్త్రీ సమన్యాయ రాజనీతి సూత్రాలు

కొన్ని సంఘముల సమిష్టి సంఘముగా ఎల్.డబ్ల్యు.ఎఫ్. ఏర్పడి ఈ దిగువనీయ బడిన వాటికి సేవచేయుటకు కట్టుబడి యున్నది.

1. స్త్రీ సమానత న్యాయమనే అంశం మా సంస్థకు ఒక వేదాంత పునాది. మనుష్యు లందరి గౌరవానికి మరియు న్యాయానికి మేము కృషి చేస్తాము. స్త్రీ పురుషులు సమానత్వపు న్యాయాన్ని ఒక మానవ హక్కుగా ప్రపంచమంతా ఇనుమడింప జేయాలని మా లక్ష్యము.

2. మానవులందరికి దేవుడిచ్చిన వరములు వాడబడుతూ, ఏకత్వము, వ్యక్తి గౌరవము, న్యాయము, పాలుపంచుకొనుట, ఒకరి యెడల మరొకరి బాధ్యత మరియు స్వచ్ఛందత అను అంశములన్నిటిలో స్వచ్ఛందత విలువలు పాటించబడాలి.

3. సంస్థ మరియు సమాజముల అన్ని స్థాయిలలోను నిర్ణయాలను గైకొను సమావేశాలలో సమానమైన పాలుపంపులు జరిగించాలి. సంస్థ యొక్క అసెంబ్లీ, కౌన్సిల్ తీర్మానములయందు స్త్రీ పురుషుల ఏకత్వము మరియు తరాల మధ్య ఆంతర్యము లేకుండా విధానాలను అనుసరించాలి.

4. అన్ని మానవతా సేవాకార్యములలోను, అభివృద్ధి పనులలోను స్త్రీ పురుషుల విశ్లేషణను గమనిస్తూ ఏకత్వమును, న్యాయపంపిణీ పద్ధతులను సమానత్వము కొరకు (ఉద్దేశపూర్వకంగా) ఒక నిబంధనగా వివరించి మాట్లాడుతూ కొనసాగాలి. ఇందువలన, సమానత్వపు న్యాయము పై అభివృద్ధి ఫలితాలను గుర్తించి విశ్లేషించుట ప్రధానంగా అవసరమైనది.

5. స్త్రీ పురుషుల మధ్య సంఘర్షణ సంపదల పంపిణీలలో దోపిడి వంటివాటిని అంతమొందించుటకు స్త్రీలను ఉద్యోగులుగా, అధికారులుగా నియోగించడాన్ని ఒక ప్రధాన సూత్రంగా తీసుకొన్నాము. తద్వారా స్త్రీలపై హింసను నిరోధిస్తూ లేదా ప్రతిఘటిస్తున్నాము.

6. మగవారు వారి యొక్క పురుష సామర్థ్యము పూర్తిగా వినియోగించవలసిన కార్యక్రమాలలో వారిని గుర్తించి, నియోగించడం ద్వారా మగవారికి యోగ్యమైన న్యాయాన్ని కలుగజేస్తున్నాము.

7. నిర్ణయాలు చేయు సమావేశాలలో మరియు నాయకత్వపు అంశాలలో చిరకాలంగా పాతుకొని పోయిన సాంప్రదాయాలను నిర్మూలించుటకు, అనగా స్త్రీ అధికారములోకి రాకుండా చేసే అవరోధాలను నిర్మూలించుటకు సంభాషణలను మరియు నిర్మాణాత్మక కృషిని చేస్తాము.

8. వ్యవస్థీకరమైన ప్రధానమైన విధానాలు, వ్యవస్థలు, వ్యవహారాలు ఆర్థిక అంశాలు, మానవ వనరుల నిర్వహణ, సిబ్బంది నియామకం ప్రాతినిద్యము మరియు నిర్ణయాలను తీసుకొను సమావేశాలలో స్త్రీకి సమాన వాటాను కలిగించి న్యాయమును సాధిస్తాము.

9. ప్రణాళికా విభాగాలలో, మధింపు చేయు విషయాలలో, ఆపాదించుకొను అంశాలలో, అమలు చేయుటలో లక్ష్యము వైపుకు నడిపించుటలో పథకాల రంగాలలో, అన్ని కార్యక్రమాలలో స్త్రీ పురుషుల విశ్లేషణ స్థాపించబడిన కార్యక్రమాలుగా నడిపిస్తాము.

10. సమానత న్యాయమనే దృక్పథంలో భక్తి జీవితము, బహిరంగ క్రైస్తవ ఆరాధన మరియు వేదాంత అంశాలన్నిటిలో మా యీ లక్ష్యం నెరవేరబడాలి.



# ఎల్.డబ్ల్యు ఎఫ్ స్త్రీ సమన్యాయ రాజనీతి విధానం

సమానతాన్యాయం సిద్దించడమే లక్ష్యంగా రాజనీతి విధానం అమలు కావడాన్ని పర్య వేక్షిస్తాము.

దీని సూత్రములు సమానతాన్యాయమును ద్యానము చేస్తూ బోధనా విధానాన్ని అంది స్తాయి. అవి మూడు విధానా సూత్రములు: చూచుట, న్యాయము చేయుట మరియు క్రియలు. ఇవి సందర్భానుసార సంఘటన లను చేయుటకు అంశాల జాబితాగా రూపొం దించబడతాయి.

ఈ మౌళికమైన దృక్పదాలను అన్వయిం చుట, వారి సొంత సంఘటనలకు. భాషల లోనికి తీసుకొని వచ్చుట, బోధనా విధానా లలో సమ్మిశ్రమం చేయుట మా సంఘము యొక్క విధానాలు.

- **చూచుట:-** అనగా సందర్భాన్ని మరియు దాని వాస్తవాన్ని గమనించి, ఆలో చన చేయుట.
- **న్యాయము చేయుట:-** వివేకము అనగా నిర్ధిష్టమైన సందర్భాల నుండి తలయెత్తు సమస్యలను మరియు వాస్తవాలను మానవహక్కుల దృష్టితో వేదాంత విధా నంలో, బైబిల్ అనుసరణలోకి తీసుకొని వచ్చుట
- **క్రియలు** అనగా ఆచరించుట ఇలాంటి నిర్థిష్టమైన సందర్భాలను, వాస్తవాలను వివేకంతో యోచించినట్లుగా తగిన చర్యలు చేపట్టబడుట.

**చూచుట:-** ఏకత్వము కొరకు సంఘము చేయు ప్రయాణంలో ఇది ఎక్కడ నిలుస్తుంది? ఈ మొదటి భాగము స్త్రీల పాత్ర మరియు స్త్రీ పురుషుల విశ్లేషణ అనుసరణలలో ఆరం భపు అంశాలను ఇది అందిస్తుంది. సంఘము నందు స్త్రీ పాత్రపై ఇది బోధిస్తూ, దీనిలో స్త్రీ పురుషులు ఏ విధంగా వేదాంత సాధనము లుగా వాడబడుతున్నారో వివరిస్తుంది. వాస్త వాలను నిశితంగా పరిశీలించడం మరియు స్త్రీలు ఎదుర్కొంటున్న ప్రధాన అవరోధము లను గూర్చి చేయబడే విభిన్న ప్రసంగాలు,

సంభాషణలను శ్రద్ధగా గైకొనుచుండుట అమలు చేయుట మా పాలసీలో ఆరంభపు మెట్టుగా పరిగణించబడుతుంది. స్త్రీ సామానత అవగాహన మరియు విధానాలు ఎక్కడో శూన్యత నుండి రావు, కాని సంబంధిత వ్యక్తులు, విభిన్న వర్గాల ప్రజలు మరియు సమాజముల యొక్క విజ్ఞానము ద్వారా పెల్లుబుకుతాయి.

**న్యాయము/ వివేచనము:–** ఇది బైబిల్ మరియు వేదాంత శాస్త్రములకు సంబంధించినది. లూథరన్ సంఘము వారికి సమానత్వ వాదం ఎందుకు ప్రాధాన్యం? మా సంస్థ యందు బైబిల్ నందు మరియు లూథరన్ సాంప్రదాయాలు విశ్వాసపు భావాన్ని స్త్రీ లేదా పురుషలింగ దృక్కోణం నుండి దృష్టి సారిస్తారు. విశ్వాస భావమునందు లింగ సమానత్వము లింగన్యాయముగా భావించబడింది. న్యాయము అనే ఆరాంభపు అంశము నుండి సమానత్వ సంబంధాలు పరిగణించబడతాయి. న్యాము అనేది ప్రవచనాత్మక ప్రకటన. దీనిపై ఆధారపడియే సామాజిక మార్పు మరియు అందరి గౌరవమునకు భద్రత కల్పించబడుతుంది. బైబిల్ ప్రకారమైన ఈ న్యాయ వేదాంత చర్చల ద్వారా విశదీకరించబడి దీని నంతటిని ఘనంగా ప్రభావితం చేస్తుంది. లూథరన్ మత సంస్థయందు సమానతాన్యాయము అనే కోణం ద్వారానే విశ్లేషించబడి మౌలికమైన అన్ని వేదాంత భావాలు స్థాపించబడ్డాయి. ఈ సంభాషణ నుండియే సమానత న్యాయము రాజనీతికి వేదాంత పరమైన ప్రవేశం స్థాపించబడింది.

**క్రియలు:–** అమలుచేయుడం మరియు సందత్సనహితం చేయడం. ఈ మూడవ భాగము అమలు చేయు ప్రక్రియలకు కావలసిన వ్యూహాత్మక సూత్రములను, ఇంకా మార్గదర్శకాన్ని యిస్తుంది. 7 అంశాలుతో కూడిక ఒక పట్టికను కార్యాచరణకు సిద్ధం చేస్తుంది. అమలు చేయు ప్రక్రియకు మొదట విలువలు మరియు గమ్యాలకు సంబంధించి ఒక పరిచయాన్ని యిస్తూ కొన్ని వ్యూహాలను ఒక జాబితాగా రూపొందిస్తుంది. ఈ విధానం చర్యలలో పాలు పంచుకోవడానికి అభిప్రాయపడింది. విభిన్నమైన ప్రదేశాలలోని సందర్బాలలో అన్వయించడానికి చాలా స్పష్టంగా మరియు క్రియాత్మకంగా ఈ రాజనీతి తెలియపరుస్తుంది. ఏడు భౌగోళికమైన ప్రదేశాలు ఆసియా, ఆఫ్రికా, నోర్డిక్, తూర్పు యూరప్ పశ్చిమ యూరప్, ఉత్తర అమెరికా, లాటిన్ అమెరికా మరియు కారిబియన్‌లలో 142 సభ్యత్వ సంఘాలలో ఆఫీసు యొక్క విధులు చాలా క్లిష్టంగా వుంటాయి. ముఖ్యంగా కమ్యూనియన్ ఆఫీసు ఇంగ్లీషు, ఫ్రెంచి, జర్మనీ మరియు స్పానిష్ భాలలో విధులు నిర్వహిస్తుంది అయితే మొత్తం ప్రపంచ సభ్య సంఘాలలోని అనేకమైన విభిన్న భాషలలో ప్రాదేశిక బాషలలో విధులు పంచుకోబడతాయి. ఇలాంటి గొప్ప విబేదం బాషకు బాషలకు మధ్యలో నుండడం వలన లిఖిత పూర్వకంగా కొన్ని అభిప్రాయాలను, వాదనలను అందరికీ ప్రసారం చేయడం ఒక సవాలుగా నిలుస్తుంది – ఇటువంటి పరిస్థితులలో భవిష్యత్‌లో జరుగబోయే వాదనలను ఒక గ్రంథంగా ప్రచురించడం సామాజిక మార్పుకు కృషి చేయడం ఎలా సాద్యమౌతుంది?

ఈ సమానత న్యాయ రాజనీతి సామాజిక మరియు క్రైస్తవ సంఘ జీవితం, వ్యక్తి జీవితాలలో సంబంధాలలో మార్పును చేకూర్చే ఉద్యమాలలో అందరికీ ఒక ఆహ్వానం, మొదట దీనిని అవగాహనతో జీవింపచేయాలి. మా రాజనీతిలో వర్ణించిన కొన్ని సూత్రములను సంవాదంగా చేయడానికి మా విధానం ఒక నిర్ధిష్టస్వరూపాన్ని అందిస్తుంది. కనుక వాస్తవాలలోనికి ఇమడ్చబడిన ఒక దానిని విశ్లేషించడం ఆరంభంలో సభ్యులు లేవదీసే ప్రశ్నలను వాటిని బైబిల్ గ్రంథవాక్యములకు అన్వయింపచేయ పాటిస్తుంది. వీటికి ప్రపంచ మానవహక్కుల సిద్ధాంతాన్ని కూడా అన్వయింపచేస్తుంది. సాంస్కృతిక పరమైన సాంప్రదాయాలను, వ్యవస్థలను వృద్ధిచెందే సామాజిక మార్పు మాదిరులతో పోలుస్తుంది. కేవలము విశ్లేషణ ఒక్కటే సరిపోదు. ఆచరించడం మరియు ఉదాత్త భావాలు మరియు విలువలకు జీవం పోయడం ముఖ్యం కనుక అమలుచేయడం, వృద్ధిని సాధించడం అనే ప్రక్రియల ద్వారా ఆశించిన అంతిమ ఫలితం చేకూరుతుంది.

కమ్యూనియన్ ఆఫీసు క్రియాత్మంగా గ్రంధస్తం చేస్తున్న వివిధ సంస్కృతులు ఇంకా ఒక సమస్యగానే మిగిలియుంది. సంస్కృతులు జ్ఞానయుక్తముగా వివరించబడుచున్నను, ప్రవర్తనలు, నమ్మకాలు, విలువలు మరియు సాంకేతిక చిహ్నములు ఒకదాని తో మరొకటి

సమీకృతం చేయబడి, ఆమోదించబడు చున్నను మరియు విభిన్న సమాజములతో పరస్పరము పాలుపంచుకోబడుచున్నను, అభిప్రాయాలు మాత్రము శక్తివంతంగానే ఉంటూ స్థిరంగా నుండుటలేదు. కనుక సంవాదం చేసేటప్పుడు సాంస్కృతిక సంగ్రహాలను, భక్తి భావాలను పరిగణలోనికి తీసుకొనవలెను. ప్రతీదాని సందర్భము ఈ పరిస్థితిలో అమలులోనికి తీసుకొని రావడానికి ప్రాధాన్యతలను వివరించాలి. ఒకదాని వాస్తవస్థితి ప్రభావం మరొకు దానిపై నుండదు. ఏది ప్రధానమైనదో వివరించలేదు. ఒకరితో మరొకరు కలిసి నేర్చుకొనుట, పంచుకొనుట వంటివి సంఘము నందు సమాజమునందు న్యాయమును సాధించటకు తీసుకొను చర్యలను గొప్పగా ప్రభావితం చేయగలవు.

చర్చించేవారు మరియు కార్యచరణ చేయువారి జీవితాలలో ఈ పోలసీ ఏ సమాజిక మార్పును తీసుకొని రాగలదు? ఈ ప్రక్రియ జరుపుటయందు యిదే ముఖ్యమైన ప్రశ్న.

చిన్నదిగా కాదు. చివరిగా వేడుకచేయ్! ఒకరితో మరొకరు కలిసి రావడం, క్రైస్తవ వేదాంతమందు మరియు జీవనమందు నిర్ణయాత్మకమైన మార్పులను గూర్చి చర్చించే సిద్ధపాటు, ముందుకు రావడాన్ని, హర్షించి ప్రోత్సాహించాలి. ఒకరితో ఒకరు కలిసి వుండడం, సంస్కారం తీసుకోవడం, పాటలు పాడి ప్రార్థించడాన్ని కొనియాడాలి.

ప్రజలు నూతన జీవితాన్ని
జీవించాలని, ఒకరితో మరొకరు
చేతిలో చేయి వేసుకొని నడవాలని
దేవుడు పిలుచుచున్నాడు. మార్పు
కొరకు నూతనమైన ఈ సమయం
పరిపక్వ మయింది. ఈ క్షణమే దీనిని
పాటించాలి. ఎవరూ ఒంటరిగా
లేకుండా మనమందరము కలిసి
నడుద్దాం. కనుక వచ్చి, చేరు!
(తుమామినా 221 డెయుస్ చామా ఎ
జెంటీ ప్రావుమ్ మొమెంటో నొవొ)

## కమ్యూనియన్ ఆఫీసు దానియాత్రలో ఏకత్వం కొరకు ఎక్కడ నిలుస్తుంది:-


**స్త్రీల పాత్ర మరియు స్త్రీల నాయకత్వం :-**

దశాబ్ధాల తరబడి, దిలూథరన్ వరల్డ్ ఫెడరేషన్ దీని వేదాంత మరియు ఆచరణా యుత లక్ష్యాలలో ఏకత్వ అంశాన్ని అతి ప్రధానమైన విలువలలో ఒకదానిగా ఎంచుతుంది.

స్త్రీల పాత్రను ప్రోత్సహించడానికి గత కాలములందు తీసుకొనబడిన తీర్మానాల ద్వారా మనము ధృవీకరిద్దాం.


- 1952 సం॥నందు ఎల్.డబ్ల్యు. ఎఫ్ యొక్క రెండవ అసెంబ్లీ హాన్నోవర్, జర్మనీయందు స్త్రీల విభాగం ప్రవేశపెట్టబడి ఉమెన్స్ కమీషన్‌ను నిర్వహించింది. ఇది 1975 సం॥లో నియోగించబడిన ఉమెన్స్ డెస్క్, మొదటి ఎడ్వయిజరీ కమిటీకి మార్గదర్శి అయిది. 1970 సం॥ ఇవి యాన్, ఫ్రాన్సునందు ఎల్ డబ్ల్యు ఎఫ్ యొక్క 5వ అసెంబ్లీలో ఉమెన్స్ డెస్క్ ను రూపకల్పన చేయాలని ఒక తీర్మానం చేయబడింది.
- 1984 సం॥ బుడాపెస్ట్ నగరం, హంగేరి దేశమునందు జరిగిన 7వ అసెంబ్లీ నందు స్త్రీల పాత్ర మరియు అభిషక్తులు కాని సంఘస్థులైన స్త్రీలను గూర్చి చారిత్రాత్మకమైన నిర్ణయాలు గైకొనబడినాయి. స్త్రీలకు కనీసం 40శాతం కోటా పద్ధతి ననుసరించాలని తీర్మానము చేసారు. (1990 కురిటిబానందు) 8వ అసెంబ్లీ మరియు (విన్నిపెగ్ 2003 సం॥) 9వ అసెంబ్లీ ఈ తీర్మానాలు ధృవీకరిచబడినాయి.
- అసెంబ్లీలు మరియు కౌన్సిలులు, కమ్యూనియన్ ఆఫీసుకు చెందిన ముఖ్యమైన శాసన సభా వర్గాలు స్త్రీలకు అభిషేకము నిచ్చి వారిలోని తలాంతులను వెలుగు చూడాలని దీనిని విశ్వకమ్యూనియన్ యందంతటా ప్రతిష్ఠాత్మకంగా ఆచరించాలని తీర్మానం చేసారు. వేదాంత భావం ఒకటి మరియు స్త్రీలకు అభిషేకమునివ్వాలనే దృక్పథం ప్రకారం స్త్రీలనందరిని సమైక్యపరిచి వారిద్వార అభిసేక పరిచర్య చేయించాలి. ఇందుమూలంగా సువార్తలో ఏకత్వపు భావానికి ప్రజలు సాక్ష్యమిచ్చుదానిని మరియు సంఘమునందు

**ఎల్ డబ్ల్యు ఎఫ్ సభ్య సంఘాలు స్త్రీలకు అభిషేకము ఇచ్చిన వివరము**



స్త్రీలను అభిషేకించి సంఘాలు
ఇంకనూ స్త్రీలను అభిషేకించని సభ్య సంఘాలు

**ఎల్ డబ్ల్యు ఎఫ్ సభ్య సంఘాలకు చెందిన సభ్యులు స్త్రీలకు అభిషేకమును యిచ్చిన వివరము**




స్త్రీలను అభిషేకమిచ్చిన సభ్య సంఘాలు
ఇంకనూ స్త్రీలకు అభిషేకమివ్వని సభ్య సంఘాలు

**కుడివైపున పేర్కొన్న పఠనములో 70.5 మిలియన్ల కమ్యూనియన్ నందున్న లూథరన్లు గొప్ప జనాభాగా ఎల్ డబ్ల్యు.ఎఫ్ సభ్య సంఘమునకు చెందిన వారు స్త్రీలకు అభిషేకమిస్తున్నారు.**

స్త్రీలపై గల గౌరవభావానికి ఇది అద్దం పడుతుంది.

ఆరాధన నిర్వహించు అర్చక పాత్ర యందు స్త్రీలు వుండుట ప్రధానమైనది. అయితే కేవలము ఏకత్వభావనను సంఘ చరిత్రయందు పొందుపరచుటకు మాత్రమే కాదు. ఇదొక ముందడుగు ఏకత్వభావం సాధింపు విషయంలో శాసనాలు చేయు సభలో స్త్రీ పురుషులు సమాన ప్రాతిపదికన నుండుట మరొక మైలురాయి. ఎల్.డబ్ల్యు. ఎఫ్ వర్గాల ఎక్లీషియా సెంపెర్ రిఫార్ మన్డా అనే భావాన్ని అనేకమైన మార్గల ద్వార సంఘ దిద్దుబాటు విధానంలో పొందుపరచి కొనసాగిస్తున్నారు.

కమ్యూనియన్ యందు ఎన్నో సమానతా వాదనానుకూల విధానాలు జరుగుతూనే ఉన్నాయి. స్త్రీల యొక్క పూర్తి పాత్రను సమర్థించే ఆలోచనా విధానాలు, తీర్మానాలపై ఆధారపడి మార్పులు జరుగుతునే వున్నాయి. ఉదాహరణకు కోటా (రిజర్వేషన్) పద్ధతి సంస్థ అన్ని రంగాలలో అసెంబ్లీ మరియు కౌన్సిల్ మొదలుకొని మిగిలిన వాటినన్నింటిలో స్త్రీల నాయకత్వమును సమర్థిస్తూ ప్రగతి పథంలోకి నడిపిస్తున్నది.

స్త్రీల ప్రగతి, అధినాయకత్వ స్థాయిలకు విఘాతం కలిగించేలా నెలకొనియున్న ఆచరణాత్మక అవరోధములన్నింటిని కోటా పద్ధతి

అనబడే నిర్మాణాత్మక యంత్రాంగం తొల గించటానికే రూపొందించి, స్థిరపరచ బడనది. ఎల్.డబ్ల్యు.ఎఫ్‌కు సంబంధించిన స్త్రీ వర్గాల ద్వారా, స్త్రీలు మరియు అమ్మా యిలు వారి పొరుగువారికి సేవలందించుట ద్వారా సమాజ శ్రేయస్సుకు తోడ్పడు చున్నారు. కాని సంఘము ఇంకనూ సమా జంలో కొందరు కొన్ని ఆధిక్యతలను అనుభవించడం మరోవైపు కొందరిని అణగ ద్రొక్కి బాధించడం, వ్యక్తి స్వేచ్ఛను బంధించ డం వంటి వాటిని ఎదుర్కొనలేకపోతున్నది.

కోటా విధానం వలన స్త్రీల ఉనికికి మంచి భరోసా కలిగి వారు హక్కుగా అనుభ వించుచున్ననూ, చాలాసార్లు స్త్రీలు పూర్తిగా వారిహక్కుల్ని నెరవేర్చుకొను మార్గములో ఆటంకాలను అధిగమించలేకపోవుచున్నారు. విశ్వవ్యాప్తంగా నిర్ణయాలు (శాసనాలు) చేయ బడినప్పటికి ఆ అసెంబ్లీకి మరియు ప్రాదే శికంగా లేదా స్థానికంగా జరుగుతున్నదానికి పొంతనలేదు. అదివేరు ఇక్కడ వేరు అనే పరిస్థితి. కోటాను కేవలం నింపివేసి స్త్రీలను ప్రదర్శించినంత మాత్రాన సరిపోదు. ఎందు కంటే ఈ స్త్రీలు ఖచ్చితంగా బాధ్యత గల పాత్ర వహిస్తారన్న నమ్మకం లేదు. గతంలో అసెంబ్లీ ద్వారా చేయబడిన తీర్మానాలకు విశ్వాసపాత్రంగా నుండాలంటే మరియు పూర్తి ఏకత్వమనే గమ్యాన్నిచేరాలంటే స్త్రీలం దరూ సంఘులవలె మార్పుపొంది వారు మరియు వారి బిడ్డల ద్వారా శక్తికలిగిన ఒక విశ్వకమ్యూనియన్ గా పరిణితి చెందవలసిన, సత్వర ఆవశ్యకత వుంది.

ఎల్ . డబ్ల్యు కమ్యూనియన్ ప్రకటించిన దైవిక సందేశము “స్త్రీలపై హింస చేయవద్దు” అనేది ఒక గొప్ప సంఘటన అనగా సంఘా లలో హింస ఉనికిలోనే వుంది అనే ఒప్పుకొం టుంది మరియు అలాంటి హింసను ఎదు ర్కోవడానికి ఏచర్యలు చేపట్టాలి అని చర్చి స్తుంది.

స్త్రీలపై జరుగుచున్నహింసను ఎదుర్కోవ డానికి సంఘాలు మరియు సంఘ ఆధారిత వ్యవస్థలు అన్యాయాన్ని ఎదిరించే నీతి సూత్రాన్ని తీసుకొంటున్నాయి. క్రైస్తవ ఆచారాలు, సమాజసేవ, వేదాంత పఠనాలు అన్యాయానికి వ్యతిరేకం ఒక వంతు పాత్రను నెరవేరుస్తాయి. అయితే మతానికి మరియు సంస్కృతికి మధ్య ఒక ప్రమాదకరమైన తేడా వుంది. సాంప్రదాయ వ్యవహారమనే ఊభి లేదా గుంటలోకి స్త్రీలు ఇరుక్కొని పోతారు. తక్కువ స్థాయిని అంగీకరించి అలాగే వ్యవహ రించబడతారు. ఇది వారి బలహీనత స్థితి. దీని వలన తరుచుగా హింస ప్రయోగించ బడుతువుంటుంది. ఎల్.డబ్ల్యు ఎఫ్ కార్యా చరణ ప్రణాళిక (ఏక్షన్ ప్లాన్) అమలు పరుచు ప్రక్రియద్వారా నేర్చుకొన్న అనుభవాల్ని బట్టి సంఘాలు యిచ్చిన నినాదం “స్త్రీలపై హింస చేయవద్దు” మతము అనేది నిర్ణయాత్మకమైన విషయం. దీని ద్వారానే హింసను జయించే ప్రయత్నాలు చేయాలి అని స్పష్టంగా తెలుపు తుంది. క్రైస్తవునిగా ఒకని బాధ్యత ఏమిటంటే ఏది ఏమైయున్నదో అలాగే దానిని పిలవాలి. ఇందువలన కమ్యూనియన్ బహిరంగంగా స్పష్టంగా యిలా ప్రకటించింది. స్త్రీలపై హిం సను చేయడం పాపము సంఘాలు ఒక క్షేమమైన పరలోకమువలె నుండాలి.

## స్త్రీ సమన్యాయం చేసే మార్గంలో కమ్యూనియన్

అన్ని వ్యవస్థలయందు మరియు అన్ని స్థాయిలలో స్త్రీ సమన్యాయం సాధించుటకు ఎల్. డబ్ల్యు .ఎఫ్ దాని లక్ష్యానికి నిరంతరము బలం చేకూరుస్తున్నది.

- 1997 సం॥ హాంకాంగ్ నందు జరిగిన 9 వ అసెంబ్లీ నందు స్త్రీ పురుషుల సమా నం న్యాయం కమ్యూనియన్ చేయవలసిన ముఖ్యమైన కార్యాలలో ఒకటిగా గుర్తించబడినది. ఈ అంశాన్ని వేదాంత పరంగాను బైబిల్ మూలంగాను ఒక న్యాయమైన క్రియగా ఎల్లప్పుడూ ప్రసం గించాలి. ఒక అంశంగా దానికి సంబం ధించే విషయాలను పాటించాలి. నాయ కత్వము విషయంలో అసమానత అనే సమస్య రాకూడదని ప్రకటించింది.
- విన్నిపెగ్ నగరం, కెనడాలో 2003 సం॥న 10వ అసెంబ్లీ అనేక సమస్యలపై చర్చించి గత సంవత్సరాలలో చేసిన తీర్మానాలను తిరిగి స్థిరపరచింది. సంఘము మరియు సమాజ చరిత్రనందు స్త్రీలు మరియు ఆడపిల్లలు పూర్తిగా అన్ని

రంగాలలోకి ప్రవేశించాలని మరియు వారు వృద్ధిపొందేటట్లు చూడలని దీని ముఖ్యోద్ధేశము.

- పొరుగు వారి యెడల ప్రగాఢమైన శ్రద్ధ చూపి సేవ చేసినపుడు వేదాంత పరమైన నెరవేర్పు జరుగుతుందిని సంఘముల యొక్క సమాజసేవ అనుభవాలు నివే దిస్తున్నాయి. వారి సమాజిక సేవలలో ప్రజా బాహుళ్యమునకు సంబంధించి, వినుట, చూచుట, సంబంధించి యుం డుట, వివేచనము, బాధితులు మరియు హింసకు గురియౌతున్నవారిని గూర్చి సంఘము శ్రద్ధ వహిస్తుంది. ప్రజలతో సత్సంబంధాలు కలిగిన ఈ శక్తియుత మైన ఉద్యమాలలో విశ్వాసపు గొప్ప ప్రభావమునుండి ఎన్నో మెలకువలు, గమనికలను సంఘము అందిస్తుంది. కనుక కొందరు సంఘము ద్వారా పౌరులు గాను, కొందరు సొంతంగా పౌరులుగా నుంటారు. సంఘపౌర సత్వము వేదాంతపరిధిలోని ఒక భాగము. సృష్టియెడల మరియు సమస్త మానవాళి యెడల దేవునికి గల శాశ్వత ప్రేమ యందు వీరు భాగస్వాములుగా సంఘపౌరులు అవగాహనను పొందు తారు. లోకములోనికి పంపబడుట అనేదానిని గూర్చి ప్రార్థనాపూరితమై సొంత అవగాహనతో, ఇదంతా దేవుని కృపద్వారా జరుగుతుందని భావించ బడుట, అంటరానితనమనే పరిస్థితుల నుండి విడుదలను పొంది ప్రగాఢమైన



కనికరముతో లోకములోని సంతోషములు, దుఃఖములు మరియు బాధ, ఆశలు లోనికి ప్రవేశిస్తారు.

- ఎల్. డబ్ల్యు.ఎఫ్ యొక్క సమాజసేవ అవగాహనలో ఏ తేడా లేకుండా మనుష్యులందరికి పూర్తి హక్కులు మరియు సమన్యాయమును వృద్ధి పొందించాలి. పర్యవసానంగా, స్త్రీల నాయకత్వము మరియు వారి పూర్తి పాత్ర వృద్ధి కావించుటలో నిమగ్నమౌతుంది. ప్రత్యేకించి స్త్రీ పురుష సంబంధాలలో మరియు అన్ని స్థాయిలలో అన్ని రంగాలలో న్యాయసద్భావన అనే ఒక మూలాధారముపై మా సంస్థ సమాజసేవ పేదవారి హక్కులకు మరియు బాధితుల హక్కులకు పరిరక్షణ కల్పిస్తుంది.
- 2009 సం॥నందు శక్తి మరియు స్త్రీ జాతి సంబంధ అంశాలను ఒక పద్ధతిగా రూపొందించి ఒక గ్రంధాన్ని ప్రచురించారు. మీ మధ్య యిది యిలా వుండదు. లింగ బేధము మరియు శక్తి అంశాలపై ఒక విశ్వాసపు ఆలోచన అనేవి కౌన్సిల్ ద్వారా ఆమోదించబడినవి. వేదాంత భాష్యమునకు యిది మరొక ఉదాహరణ మరియు యిది రాజనీతిని అభివృద్ధి చేయుటకు ఒక మూలాధారాన్ని కలిగిస్తుంది.
- ఇంకా ఎల్.డబ్ల్యుయు.ఎఫ్ సంఘముల (సమ్మేళనం) సమాజముగా ప్రపంచ మానవహక్కుల భావాలతో దీని సభ్య సంఘాలు పొందిన అనుభవాలను మరియు క్రియాశీలత ద్వారా సమన్యాయము చేయుటకు ఒక భూమికను స్థిరపరచుకొన్నది. సంఘములు మరియు వాటి వ్యవస్థలు సమన్యాయమును ఆధారంగా చేసుకొని ఒక కమ్యూనియన్ సంబంధిత రాజనీతిని వృద్ధి పొందించుచున్నది. ఇది క్రిందనుండి పైకి పోవు మధ్యమము సాధారణ మనుషుల సామాన్య పరిస్థితుల నుండి అనుభవాలను ప్రోగుచేసి ఒక పద్ధతిని రూపొందిస్తుంది. ఈ అనుభవాలు మరియు ఆమోదములపై ఆధారపడి కమ్యూనియన్‌కు క్రొత్త స్వరూపమివ్వడమైనది.

అన్ని స్థాయిలలోను, సభ్యసంఘాలలోను, ఆఫీసులలోను, కార్యక్రమాలు మరియు పథకాలలోను కార్యచరణ ద్వారా పొందిన అనుభవజ్ఞానముతో ఇంకా గొప్పదైన ఒక సమగ్ర అవగాహనా సరళిని వేదాంతపు భాష్యాలలో పాతుకుపోయిన వాటితో సమాజాలు చర్చలు చేస్తాయి. లౌకిక సమాజములో ఆధిక్యత గల వారు మరియు బాధితులున్న వ్యవస్థలో పాతుకు పోయిన సాంస్కృతిక ఆచారములు నాయకత్వపు అంశాలలో స్త్రీలను ఆటంకపరుస్తూ రాకుండా చేస్తున్నాయి. నాయకత్వపు అంశాలలో స్త్రీలను ఆటంకపరుస్తూ రాకుండా చేస్తున్నాయి. దీనిని ఎలా ఎదుర్కొని నిర్మూలించాలో సమాజం చర్చిస్తుంది. బల్ల యొద్ద మగవారితో సహా ఆడవారు వుండునట్లు బల్ల యొద్దకు ఆడవారిని తోడ్కొనిరండి అనే వాక్యము కంటే ఇంకా ఎక్కువ ప్రయోజనాన్ని స్త్రీలకు కలిగించే విధంగా కమ్యూనియన్ కృషి చేస్తుంది.

## బైబిల్ మరియు వేదాంత పరమైన పునాది : లూథరన్ సమాజానికి సమన్యాయము పట్ల ఎందుకు పట్టింపు?

సమన్యాయము అన్వయించుకొని, వృద్ధి చేయుట చారిత్రాత్మకమైన ఒక లక్ష్యమును నెరవేర్చుటలో ఒక భాగము, దేవుని కృప యీ లోకమునందు శరీరధరియై యుండు దానిని గూర్చిన ఆలోచన చేస్తుంది. లూథరన్ వేదాంతం దాని మూలవనరులలో చాలా ఘనమైనది. సమన్యాయమును ఒక విశ్వాసపు ప్రమాణముగా అన్యోన్య బాధ్యతలను గూర్చి లోతైన ఆలోచనలను కలిగిస్తుంది.

లూథరన్ వేదాంతమునందు సందర్భ సహితం చేయుట ఒక విశేషమైన కార్యము ఎల్. డబ్ల్యు.ఎఫ్ నిరంతరం ప్రాదేశిక చర్చలను గూర్చి ప్రస్తావిస్తుంది. 2012-2017 ఎల్. డబ్ల్యు. ఎఫ్ వ్యూహాము ననుసరించి సమాజ సంబంధాలు ఒకదానిపై మరొకటి ఆధారపడి యుంటాయి. నిర్ణయాలు చేయుట మరియు కార్యాచరుణకు సంబంధించి అనేకమైన కేంద్రాలు పనిచేస్తున్నాయి. సమాజమందు ఒక భాగమైయుంటే, అవి సభ్య సంఘాలను నియోగించగలవు. కొన్ని అంశాలను కొన్ని ప్రదేశాలకు కలుపు ప్రక్రియయందు నియోగించబడిన కేంద్రాలు వారిని ప్రాదేశికంగాను మరియు

విశ్వవ్యాప్తంగాను సమ్మేళనము చేసి ముందుకు తీసుకొని రాగలవు. ఆవిధంగా ఆ కేంద్రాలు సమాజ భవితకు ఒక రూపాన్ని అందించగలవు. ప్రాదేశికత మరియు విశ్వ వ్యాప్తి మధ్యనున్న సాంస్కృతికమైన గొప్ప వైవిధ్యం ఎన్నో విధాలుగా ఒకరితో ఒకరు వివాదాలు జరుపుకోవడం, ఒకరితో ఒకరు వైవిధ్య సంబంధంగా సవాళ్ళు చేసుకోవడం తద్వారా ఒకరిని గూర్చి మరొకరు పూర్తిగా నేర్చుకోవడానికి అవకాశములను యిస్తుంది.

అనేక కేంద్రాలకు సమన్యాయం ఒక లక్ష్యాన్ని యిస్తుంది. మరియు వాటి మధ్య చర్చలను జరుపుతుంది.

మా రాజనీతి యొక్క ఆరంభంలో సమానత్వము మరియు న్యాయమును గూర్చి బైబిల్ యిచ్చిన స్వరూపాన్ని మీకు అందిస్తున్నాము ఇది మా సంస్థకు పునాది. మానవులు దేవుని స్వరూపంలో సృజింపబడినారు. మగవాడు మరియు స్త్రీ; యిద్దరు వేర్వేరు కాని సమానులు. దేవుని సృష్టి యెడల గల బాధ్యతలను మరియు ఆధిక్యతలను యిరువురు పంచుకోవాలి. మానవులు దేవునిపై ఆధారపడియున్నారు కనుక వీరు ఒకనికి ఒకరు సేవచేసుకోవాలి.

సృష్టికథలకు భాష్యం చెప్పడానికి స్త్రీ, పురుషులను పరికరములుగా ఉపయోగించేటప్పుడు కొన్ని సంక్షిప్త ప్రశ్నలు తలెత్తుతాయి. మనుష్యులందరికి సంబంధించిన విషయంలో ఎందుకు స్త్రీలు మరియు పురుషులు దేవుని ఔన్నత్యాన్ని అంగీకరించాలి? నిరంతరం కొనసాగుతున్న సృష్టియందు ఎలా స్త్రీలు మరియు పురుషులు దేవునియందు భాగస్వాములనుగా నుంటారు? భాగస్వామ్యానికి భాష్యం చెప్పే విషయంలో దానిని వృద్ధి చేయుటకు ఇద్దరు సమానంగా సృజించబడ్డారని, సమానమైన కావలిదారులని బైబిల్ ఏవిధంగా, ఎక్కడ, వాక్యము ద్వారా ప్రకటించింది? మీ సొంత సంస్కృతి ప్రకారం దేవుని కృపకు కావలి దారులనగా అర్థమేమిటి? మీ స్థానిక సంస్కృతి ఆచారములలో స్త్రీలకు మరియు పురుషుల యొక్క సమాన్యాయములో నున్న చిక్కులు, ప్రత్యేక అంశాలు ఏలాగున్నవి?

ఈ దిగువున కొన్ని మౌలికమైన లూథరన్ మత సిద్ధాంత అంశాలు యివ్వబడినవి. విభిన్నమైన కార్యములలో ఒకరికొకరు పంచుకొని జీవించడానికి సమన్యాంతో వృద్ధి పొందడానికి ఎల్.డబ్ల్యు.ఎఫ్ సభ్య సంఘాలు ఆరంభఅంశాలుగా వీటిని పరిగణిస్తున్నవి. ఆ ప్రక్రియలు మరియు చర్చలు స్త్రీ పురుషుల మధ్య పూర్తిస్థాయి సంబంధాలుంటేనే అవి భేషుగ్గా జరుగుతాయి.

## పరిశుద్ధ లేఖనములు:- పాఠానికి జీవితానికి మధ్య సంవాదం

ఎందుకు బైబిల్ అవసరమైయున్నది? దేవుని కృపను గూర్చి లోకమునకు బైబిల్ తెలియజేస్తుంది. యేసుక్రీస్తు ద్వారా దేవుని కృప వాగ్దానము చేయబడుటయే చాల ప్రధానమైన విషయమని లూథరు క్రైస్తవులకు వక్కాణించి చెప్పెను. అందువలన లూథరన్ మతాచారములో ఒక ప్రధానమైన ప్రశ్న ఏమనగా క్రీస్తును నడిపించేది ఏది? అనగా దేవుని కృప ఎలా ప్రత్యక్షమయిందో ఇది సువార్తలలో ఉదహరింపబడినది. యేసు కుంటితనము, నడుము వంగిపోయిన స్త్రీని స్వస్థత చేసినపుడు ఆమె పూర్తి శక్తిని పొందింది. (లూకా 13:10-17)

ఈ భావములు మరొకొన్ని ప్రశ్నలకు తావిస్తాయి. దేవుని యొక్క కృపా వాగ్దానము స్త్రీయెడల మరియు పురుషుని యెడల ఎలా వున్నది? స్త్రీ మరియు పురుష సమానతా దృక్పథంలో దేవుని కృప ఎంత బలంగా వాక్యాన్ని పాఠకులకు అందిస్తున్నది?

బైబిల్ లోని విభిన్న సందేశాలకు బాష్యం చేసే ప్రజ్ఞ ఈనాటి సందర్భాలతో కలిసి మనకు అందించే దీనినే వ్యాఖ్యానశాస్త్రం (హెర్మిన్యూటెక్స్) అని పిలుస్తారు.

లూథరన్ సాంప్రదాయం దానియొక్క శ్రేష్టమైన వివేకమును శక్తివంతముగాను, ఆత్మపరిశీలనకు గాను మరియు భవిష్యత్ కు తెరవబడి యున్నది. దీని వేదాంత స్వరూపములో సమాజసేవ గుర్తింపువున్నది. దేవునిలోకములో దేవునితో మానవులకు గల విభిన్న సంబంధాలను ఈ వేదాంతము ప్రకాశింపజేస్తుంది కనుక ఇది తీర్మానాలను వ్యతిరేకిస్తుంది. పరిశుద్ధ లేఖనములకు అర్థంచెప్పి బోధించుటకు లూథరన్‌లకు శ్రేష్టమైన జ్ఞానముతో వ్రాయబడిన గ్రంథములున్నాయి. క్రైస్తవులు పాష్టర్ల వంటి దేవుని ప్రజల ఇంకా విశ్వాసము ద్వారా కృపచేత అంగీకరించబడినవారని గ్రంథముల ద్వారా ప్రకటించబడింది. ప్రతిష్టాత్మకమైన న్యాయశాస్త్రము



మరియు సువార్త ఇంకా ఒకే క్రీస్తు ఒకే కృప ఒకే విశ్వాసం, ఒకే వాక్యము ఇంకా సిలువను గూర్చిన వేదాంతము మరియు బాష్యం బోధించే సూత్రము అనగా లేఖనమే లేఖ నమునకు అర్థాన్ని చెబుతుంది అనే శ్రేష్టమైన క్రైస్తవ వేదాంత విజ్ఞాన గ్రంధములున్నవి. పైన వివరించిన ప్రకారము ముఖ్యమైన ఆరంభ ప్రశ్న ఏమనగా: ఒక ప్రశ్న యొక్క పరిధిలో వెలుగు నిచ్చే గ్రంధ వాక్యమును వెదకాలి. క్రీస్తును ఏది అందిస్తుంది?

వ్యక్తిగతంగా బైబిల్‌ను చదివినా, లేదా ఒక తరగతిగా ఒక వర్గం లేదా సంఘ మంతయు లేక సమాజమంతయు చదువు టకు దానికి గ్రంధముతో క్రియాశీలకంగా నిమగ్నమవ్వాలి. చారిత్మాత్మకమైన సంద ర్భము మరియు ఈనాటి జీవిత వాస్తవికతను పరిశీలించాలి. ఈ విబేధము మరియు చారిత్రాత్మక ఘనతగల అనుభవం బైబిల్‌ను మరియు మానవజీవితాన్ని పొందికగా, పొసగియుండు విధంగా సామాజిక స్రవంతి లోకి కలుపుతుంది. అందువలన వ్రాయబడిన భాష మరియు సాంస్కృతిక విబేధం వ్రాయ బడిన శైలిలోను, నోటిమాటలలోను మరియు క్రియా సంభోధాత్మక బాష్యంలోను మరియు తీసుకొను అంశాలు, వినేప్రజలు లేఖనము లలో వర్ణించబడిన విధంగా పరిగణించ బడాలి. సామాజిక విషయాలలో ప్రతిధ్వనుల తోను లేదా తిరస్కా ధ్వనితోను ప్రస్తుత ఆచార ములను, పరిస్థితులను బైబిల్ వాక్యములతో పోల్చి చెబితే గొప్పగా స్వీకరించబడుతుంది.

లూథరన్ మతసంస్థలోనే బైబిల్‌కు అర్థం

చెప్పు విభిన్న విధానాలు ఉన్నాయి. వాటిలో కొన్ని చాలా ప్రఖ్యాతిచెందిన సందర్భాను సారంగా పదేపదే చెప్పబడుతుంటాయి. ఇవే గ్రంధ పఠనానికి, చర్చలకు ప్రారంభపు అంశాలుగా వుంటాయి. ధర్మశాస్త్రము మరియు సువార్తల మధ్యనున్న కొంత అయో మయాన్ని లేదా సంకటస్థితిని చక్కపరుచుటకు ముఖ్యమైన సాధనములను ఉపయోగించాలి. అన్యాయంగా గోచరించే వ్యవస్థలలో మార్పు లను సూచించాలి. ఈ విధంగా బైబిల్‌ను మనము చదివితే అది మనకు వెలుగు నిస్తుంది. స్త్రీలకు మంచి స్థానము దొరుకు తుంది. సమన్యామం సాధించబడుతుంది. సమాజంలో దిగువ రేఖనున్న ప్రజలు మరియు వర్గాలలో సందర్భానుసారమైన ధృక్కోణంతో బైబిల్‌ను చదివి వినిపించుట ద్వారా ప్రాదేశిక ప్రజలలో గొప్ప కదలిక చేతనత్వము కలుగుతుంది.

ప్రజలు వారివారి దైనందిన కష్టాలను బైబిల్ కథలతో పోల్చి సొంతంగా ఆలో చిస్తారు. గ్రంథములోని వాక్యములతో కలిపి చెప్పుకొనే సంఘటనలు లింగ సంబంధ అన్యాయాన్ని ప్రశ్నించడానికి గొప్ప ప్రేరణను యిస్తుంది. క్రైస్తవ సాంప్రదాయములో మరియు బైబిల్ చెప్పు సాక్ష్యులు లింగ సమాన న్యాయానికి వేదాంతపు పునాది వేస్తుంది. ఇది స్త్రీ పురుషుల మధ్య గొప్ప సహకారసహాయ సంబంధాన్ని నెల కొల్పుతున్ననూ ప్రపం చంలో ప్రఖ్యాత వంతమైన పెద్ద సాధనాలలోని నాయకత్వపు విషయంలో చివరికి స్త్రీలను ప్రక్కకు నెట్టుచునే వున్నారు. స్త్రీలు గృహసం బంధ బాధ్యతులతో ఎక్కువ భారాన్ని కలిగి యుంటారు కనుక పరిచర్యల యందు వీరికి ప్రాధాన్యమివ్వరు. ప్రజాబాహుళ్యమునకు సంబంధించి నాయకత్వపు అంశాలకు వీరు ప్రోత్సాహింపబడరు.

కొన్ని బైబిల్ వాక్యములు మరియు సంఘ ఆచారములు స్త్రీలకు హద్దులు పెట్టే విధంగా వారిని తగ్గించి వేసే విధానంలో నున్నాయి. వీటిని దేవునియందు మనుష్యులందరును సమానమే అనే దృష్టిని ఉద్దేశపూర్వకముగా పెట్టి సామాన్య సమన్యాయమనే వెలుగులో తిరిగి చెప్పబడాలి. సృష్టికాపరులనే దేవుని ఆజ్ఞ మరియు బాప్తీస్మము పొందునూతన జన్మమును గూర్చి వివరించాలి.

సంబంధిత సందర్భసహిత వాక్యపఠన ములు, వ్యాఖ్యానాల చిక్కులు సులభంగా వీడవు. సమకాలీన ప్రపంచమందున్న సాంస్కృతిక సందర్భాలు మనల్ని చిక్కులలో పడవేయుట ఈనాటిది కాదు. బైబిల్‌లో కూడా యిలాంటి చిక్కులు పెట్టునవి కనబడతాయి. ఇంకా ఇది ఆది క్రైస్తవ సంఘాలలో కూడా తారనిల్లినది.

సమాజంలోను మరియు దేవాలయము లోను స్త్రీ పురుషులమధ్యనున్న వైషమ్యాలు గూర్చి బైబిల్ గ్రంధాన్ని వుదహరించి మా మెథడాల విశ్లేషణ చేస్తుంది. పితృ మూలమైన సమాజ నిర్మాణాలలో కొందరికి పై అధి కారం మరికొందరికి అణిగి మణిగాయుండు దీన స్థితి గల మూడబావాల సంస్కృతుల గోడలను పడగొట్టుటకు అనేక కోణాలనుండి వాక్యాన్ని అర్థం చేసుకోవలసి వస్తుంది. ఇలాంటి పఠన అభ్యాసం ద్వారా సామాజిక మార్పులు హర్షనీయంగా వస్తాయి. అబ్బాయి అమ్మాయిలు కలిసియుండు, స్త్రీ పురుషులు కలిసియుండు పర్యాయ సమాజ స్థాపన జరిగి స్థిరపడుతుంది. ఇలాంటి సామాజికమైన సం బంధాలు వ్యక్తిగౌరవం మరియు న్యాయము నకు స్పష్టమైన స్వరూపాన్ని కలిగిస్తుంది.

- న్యాయాన్ని గూర్చి లేఖనములు ఏమి చెబుతున్నాయి?
- బైబిల్ లో ఏ వాక్యము స్త్రీ సమన్యాయాన్ని సమర్థిస్తుంది?
- ఏ వాక్యములు వ్యతిరేకంగా నుండి న్యాయమును సమానత్వనకు సవాళ్ళు విసురుచున్నవి?
- ఈ గ్రంథములన్నింటినీ చదువుటలో దేవుని కృపయున్నదనే దానికి అర్థ మేమిటి?

## కృప మరియు న్యాయము చేయుట: మనుష్యులందరికి ఆత్మగౌరవం మరియు స్వేచ్ఛ

- న్యాయము పొందుట నీకేలాగు తోచు చున్నది?
- పాపిగా నుండగానే న్యాయమును పొందు విషయాన్ని ఒక వ్యక్తిలా నీవెలా భావిస్తు న్నావు?
- వ్యక్తులు మరియు సంఘమంతయు కూడా పాపులుగానే యుండగా న్యాయ మును పొందుట వలన వారికి కలుగు పర్యవసానములు ఏమి?

లూథరన్ మత పునాదిగా గుర్తింపు పొం 7దిన బైబిల్ మరియు వేదాంతపు భావం విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడుట ఈ మా రాజనీతి యీ వేదాంతపు అన్వయిం పును పునాదిరాళ్ళగా ఆశ్రయించినది. ''మనలను బంధింపజేసే దానినుండి విడుదలనిచ్చేదే న్యాయము గావింపబడుట" (రోమా 5)

ఈ వేదాంత భావన ద్వారా న్యాయ మును పొందుట యనునది మానవులు యింకనూ వంశపారంపర్యంగాను మరియు అన్యాయము వ్యవస్థల ద్వారా బంధకాల భావాలలోనే జీవిస్తున్నారు. కొన్నిసార్లు అన్యా యము చట్టాలు, ఆచారాలు ద్వారా పరిపా లించబడుతున్నారు. పురాతనకాలము నుండి వస్తున్న పితృపాలనా ఆచారవ్యవస్థలు ప్రజ్ఞ, పాఠశాలను అర్హతగా పేర్కొంటాయి. అటు వంటి ఔన్నత్యా యోగ్యతలను పరిగణనలోనికి బైబిల్ తీసుకోదు. కనుక విశ్వాసము ద్వారా మరియు కృపచేతనే అనేది పాపులము మరియు అయోగ్యులము, జౌన్నత్యం, శక్తి లేని వారమైన మనకు న్యాయాన్ని కలిగిస్తు న్నది. కృప మరియు విశ్వాసము ద్వారానే ఎదుగుదలను మనము పొందుచున్నాము. కృపచేతనే నడిపించబడుతున్నామనే ప్రేరణ సామాజిక మార్పు కొరకు స్త్రీ పురుషులను చర్యలను చేపట్టమని నియోగిస్తు స్థిరపరు స్తుంది.

కేవలము సృష్టినందు మాత్రమే మానవు లందరు సమానులు కారు. పాపము నందు కూడా సమానులు. పత్రికనందు వ్రాయబడి నట్లుగా పౌలు చెబుతున్నాడు. నీతిమంతుడు ఒక్కడును లేడు... అందురును పాపముచేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు (రోమా 3:10,23) ఇది అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ మనుష్యుల క్రియలలో, కార్యాలలో, సమాజ ములు మరియు సంస్థలు కూడా వాటిలో వుండే, వుండబోవు పాపమును గూర్చి సమీక్షించన అవసరముంది.

ఇతరులకు, మనకు మరిము దేవునికి హాని కలిగించేదే పాపము. చట్టాలు, అల వాట్లు, భావాలు, అభిప్రాయాలు, విధానాలు మొదలగునవి అన్నీ దేవుని సృష్టిలోని ఏ భాగమునకు హాని కలిగించినా అది పాపమే. అందువలన పాపము ఒక వ్యక్తికి సంబం ధించినది మాత్రమే కాదు సంస్థలు మరియు వ్యవస్థలకు సంబంధించినది. ఇతరులకు నూనతభావంతో తక్కువ చేసి మాట్లాడుట, వ్యవహరించుట పాపమే అనగా ఒక వర్గం ప్రజలు చేతిక్రింద నుండాలని మరియు లొంగి ఉండాలనేది మగవారి భారాన్ని స్త్రీలు మోయాలనేది పాపపు వ్యవస్థ.పాపపు వ్యవస్థ లను గూర్చిన ఈ అవగాహన విశ్లేషణను విశాలపరుస్తుంది. అన్యాయపు వ్యవస్థను అధిగమించడం స్త్రీ మరియు పురుషుల బాధ్యతలేనని మనము జీవించే వ్యవస్థలు తెలియజేస్తున్నాయి. ఎందుకంటే ఒక పాపపు వ్యవస్థ స్త్రీ పురుషుల యొక్క మానవతా భావాన్ని అణగద్రొక్కుతూనే ఉంటుంది. కనుక ఈ బాధ్యతను స్త్రీ పురుషుల యిరువురు పంచుకోవాలి. మరియు సమాజిక మార్పు లను తెచ్చు ఉద్యమాలలో పాత్ర వహించాలి. కనుక సమన్యాయము అనునది స్త్రీ పురుషుల కిద్దరికి సమాన న్యాయము జరగాలని మరియు యిరువురు కలిసి భాగస్వామ్యం మరియు న్యాయము అనీ వాటిని ఆధారంగా చేసుకొని జీవించాలి.

విశ్వాసము ద్వారా మరియ దేవుని కృప ద్వారా పొందున్యామము ప్రపంచంలోని క్రైస్తవుల ఉనికిలో గొప్ప మార్పును తీసుకొని వస్తుంది తద్వారా అన్యాయపు వ్యవస్థల ఆచారములను విమర్శించి ఎదిరించే శక్తి సంఘములకు కలుగుతుంది. ద్రాక్షా తోటలో పనివారు అని చెప్పబడే కథలో (మత్త 20:1-16) దేవుని కృప పనివారందరి పైనా సమానంగా క్రుమ్మరించబడింది. ఎందు కనగా ఆత్మగౌరవము పునరుద్ధరించబడినది. విమోచన యందు ఈ విధంగా మానవు లందరు సమానులు.

- పనివారులు సమానంగా పొందారు కనుక వారి జీవితాలలో మార్పులు కలిగాయి. దీని బట్టి నీ అభిప్రాయ మేమిటి?
- మానవులందును న్యాయమును (రక్ష ణను) దేవుని కృపద్వారా పొందారు. కనుక సమాజంలో ఏ మార్పులు కలుగు తాయని నీవు భావిస్తున్నావు?

## దేవుడు నరావతారియుగుట : శరీరధారి మరియు న్యాయము

- యేసుక్రీస్తునందు దేవుడు శరీరధారి

యగుట మరియు రక్షించుట అనే వాటి మద్యయే సంబంధాలను నీవు చూస్తు న్నావు?

- నరావధారియగుట మరియు రక్షించుట అనువాటి మద్య ఏ సంబంధాలను నీవు చూస్తున్నావు?

పూర్తిగా మానవ శరీరంగా మానవ జీవి తాన్ని పంచుకోవాలని దేవుడు ఆశించాడు. యేసుక్రీస్తు ద్వారా దేవుడు మానవులతో వ్యవ హరించాడు. యేసు దేవుడిని చూపిస్తున్నాడు. దాస్యము నుండి ప్రజలను విడుదల గావింప బడాలని, పతనమౌతున్న లోకము యొక్క బంధకాల నుండి ప్రజలను స్వతంత్రు లను చేయాలని దేవుడు ప్రణాళిక వేసు కొన్నాడు. హింసించబడే వారిని మరియు పేదలను శక్తివంతులను చేసి స్వతంత్రంగా వారిని దేవుని సంతానముగా జీవింపచేయా లని మానవులందరిని ఆయన ఆహ్వానిస్తు న్నాడు. చెవియెగ్గుట మరియు దిగివచ్చుట అనేది దేవుని అనుభవం. సహాయము కొరకై అంగలార్చువారిని విముక్తి చేయాలని దేవుని ఉద్దేశము. (నిర్గమ 2:24; 3:7)

యేసుక్రీస్తు ఆయన అనుచరులను ఒక నూతనమైన దేవుని కుటుంబములోనికి పిలుస్తున్నాడు. ఇందు ఆయన చిత్తమును జరిగించువారే ఆయన వారసులు. శరీర సంబంధంగా మగవారి పాలనలో నడిపించ బడిన వ్యవస్థలు రూపాంతరము చెందు తాయి. (మార్కు 3:35). యేసుక్రీస్తు నందు దేవుడు నరావతారి యైనందున మానవ శరీరులందరు వారి వాస్తవాలలో, బాధలలో,



ఆనందములో క్రీస్తు బయలు పరచిన దాని యందు కేంద్ర బిందువులుగా, ముఖ్యాంశా లుగా నున్నారు. నరావతారియైన మూల ముగా మానవులతో దేవుడు ఒక బలమైన సంబంధాన్ని స్థాపించాడు. దేవుని వాక్యము మనుష్యరూపమున మనలో నివసించు చున్నది. (యోహా 1:14) పరిశుద్ధాత్మ ద్వారా శక్తిపొందిన క్రీస్తు దేహమనే సంఘము ఒక నూతన మరియు న్యాయమైన సహోదర మరియు సహోదరీల సమాజమై యున్నది. ఈ సమాజము అనగా సంఘము, ఈరోజున క్రీస్తు శరీరమై యున్నది. (1 కొరిం 12:26-27)

ప్రపంచమునందు వెలుగు దర్శింపబడ గలందులకు పరిశుద్ధాత్మ సంఘమునకు శక్తినిచ్చుచున్నది. సంఘమునకు శక్తినిచ్చు చున్నది. సంఘము దాని ఉనికి యందు న్యాయమును సూత్రముగా పొందుపరచబడి యున్నది. సంఘజీవన మందు మానవులు సమస్త సృష్టిని, నూతన కుటుంబమును గూర్చిన సన్నని రేఖా దృశ్యాన్ని చూస్తారు.

మరుగు చేయబడిన దానిని తెరచుటకు దేవుని కృప ఒక విమోచనా న్యాయాన్ని సృష్టిస్తుంది. అందువలన విచక్షణకు మరియు హింసకు గురియౌతున్న వారందరూ ఏ రూపంగా వారు న్యాయాన్ని పొందాలనే దానిని సంఘము ఒక విశ్వాస బాధ్యతగా తీసుకోవాలి. అన్ని సంబంధాలలో న్యాయం ఇమడియుండేలా సంఘాన్ని ఇది బలపరుస్తూ ముందుకు నడిపిస్తుంది.

నీ సొంత స్థితిలో దేవుని యొక్క నరావ తారాన్ని ఏయే రూపాలలో నీవు గమనించు కొన్నావు?

- ఏయే స్వరూపాలలో లేదా ఏయే మార్గా లలో దేవుని నరావతారము స్త్రీలు మరియు పురుషుల మధ్య న్యాయాన్ని నెలకొల్పుతుంది?

## పరిశుద్ధ ఆచారములు: ఏకత్వము మరియు బల్లయొద్ద స్వతంత్రంగా నిర్వహింపబడుట

- పరిశుద్ధ ఆచారములను పాటించుట యందు ఏవిధమైన స్వతంత్రమును దేవుడు వాగ్దానం చేసాడు?
- పరిశుద్ధ సంస్కారమును పొందునపుడు క్రీస్తు యొక్క సంఘము నందు విభేదమైన ఏయే నీడలను నీవు గమనిస్తున్నావు?

బాప్తీస్మము ద్వారా ప్రతీ ఒక్కడును క్రీస్తు శరీరమునందు పాలివాడగును. (1 కొరి. 12). ప్రతీ వాడును వివిధ తలాంతులు, ప్రజ్ఞ పాటవాలు, శక్తి సామర్థ్యములను పరిశుద్ధాత్మ ద్వారా అనుగ్రహించబడివాడు. ప్రతీవాడును ముఖ్యమే.

వెలివేయబడిన వారు, అణచబడినవారు, అవసరతలలోనున్న వారికి బల్లయొద్ద యేసు సంస్కారమిచ్చెను. రొట్టెను విరుచుట ద్వారా ఆయన వారికి శక్తినిచ్చెను. రొట్టె మరియు ద్రాక్షారసము ద్వారా బల్లను మనమంద రము పంచుకొంటున్నాము. మరియు మన మందరము సమానులమని మరియు మన సంస్కారము కేవలము దేవుని కృపపైనే ఆధారపడినదని గ్రహిస్తున్నాము. యేసుక్రీస్తు నందు మనమందరము క్షమాపణమును మరియు నూతన జీవితమును పొందుతు న్నాము. కనుక స్త్రీ పురుషుల మధ్య మరియు ప్రజల మధ్య మరియు పర్యావరణము నందు ఆధిపత్యాన్ని, విచక్షణను లేదా హిం సను నెలకొల్పుటకు ఏ విధమైన అధికారము ఎవనికిని లేదు. అందువలన గలతీయులను మరియు కొరింథీలలోని సంఘములను పౌలు చక్కగా ప్రోత్సాహించాడు "----స్త్రీ మరియు పురుషుల తేడా యిక ముందెన్నడు వుండదు" (గలతీ 3:26-28; 1 కొరింథి 12:13)

ఏ లింగమైననూ, శరీరమైననూ లేక యితరత్రా పరిస్థితులతోనైననూ మానవజాతి యావత్తుత క్రీస్తు కృప, క్షమాపణ, మరియు నూతన జీవమునకు రూపాంతరము కాబ డినది. జాతుల మధ్య శక్తివంతులైనవారు, సాధారణ ప్రజలు, స్త్రీ లేదా పురుషులు బాప్తీస్మము ద్వారా మార్పు చెంది రూపాం తర మయ్యారు. క్రీస్తునందు అందరును ఒక్కటే- ఏ బేధమును లేదు.

గలతీయులకు పౌలు మరొకదానిని జ్ఞాపకము చేస్తున్నాడు "స్వాతంత్ర్యము కొరకు క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసెను" (గలతీ 5:1) విశ్వాసులందరి నీతి అనగా మానవులు కేవలము స్వతంత్రులు మాత్రమే కాక, దేవుని పాలనయందు స్వతంత్రతయెడల శ్రద్ధ తీసుకొనుటకు పరిశుద్ధాత్మ ద్వారా నిలువబడినారు. సమానత్వము గల సమా జంలో సేవ చేయుటకు నెలకొల్పుటకు

మరియు జీవించుటకు స్వతంత్రత ఒకరి యెడల ఒకరు శ్రద్ధ తీసుకొనుటకు, పంచుకొనుటకు, నిర్ణయాలు తీసుకొనుటలోను మాన నిష్పత్తి, స్థాయిలు వుంచుటకు స్వతంత్రత, అధికుల సమాజమునుండి వెలివేయబడిన అధములకు, అణచబడినవారికి శక్తి నిచ్చుటకు స్వతంత్రత, స్త్రీ పురుషుల సమానత్వమును నిరూపించేదే క్రైస్తవుల స్వాతంత్రము. కనిపించే సంఘమునందు (ఇహలోక సంఘములనందు) పాలు పంచుకొనే వ్యవస్థలను, మరుగులేకుండా తెరచి చూపించే దానికి మరియు అన్యోన్య బాధ్యతలను నిర్వహించేందుకు స్త్రీ పురుషులు సమాన బాధ్యతను మోయాలి. ఈ విధంగా ప్రజలు మరియు వ్యవస్థల జీవితాలలో నిర్మాణాత్మకమైన బలమైన స్త్రీ పురుష సమన్యాయం నిర్మించబడుతుంది.

- ఏ విధంగా బాప్తీస్మము మరియు సంస్కారము నూతన జీవన విధానాల్ని నిరీక్షించి తలుపులు తెరుస్తాయి?
- నీ విషయంలో పంచుకొనే నాయకత్వంలో ఏయే విధానాలు ప్రోత్సాహింపబడాలి?

## సంఘ పరమైన స్తంభాలు : పంచుకొనే నాయకత్వము మరియు సమ ఉజ్జీల శిష్యరికము

- ఏవిధంగా నాయకత్వాన్ని మరియు శిష్యరికాన్ని బాప్తీస్మము ప్రభావితం చేస్తుందని నీవు భావిస్తున్నావు?



- స్త్రీల నాయకత్వానికి సంబంధించిన విరుద్ధమైన వాదనలకు సంఘముగా మనము ఏలా ప్రతిస్పంధించాలి?

బాప్తీస్మము ద్వారా స్త్రీ పురుషులిద్దరూ దేవుని యొద్దకు చేర్చబడినారు. మనము పాపులుగా యున్ననూ దేవుని ద్వారా పూర్తిగా అంగీకరించబడినాము అనగా, దేవుని యందు స్త్రీ పురుషులుగా ఐక్యముగా నున్నాము. మనపాప జీవితమునందును మరియు రక్షణ యందును ఏక విధంగానే యున్నాము. లింగమనే ప్రత్యేకత దేవుని యందు ఎవరికిని లేదు. ఆమె లేదా అతడు ఏమి చేసినను, వాని కార్యముల ప్రకారము కాక కేవలము దేవుని కృపద్వారానే తీర్పు పొందినాము.

సాంస్కృతిక ప్రభావముల ద్వారా మన పాత్రల మధ్య విభిన్నత వున్నప్పటికీ, మానవ జీవితమునందలి ప్రతి అంశమునందు సృజనాత్మకత మరియు స్వరూపములయందు పాలి భాగస్తులము. (ఆదికా 2:18) కొందరు పాష్టర్లు బోధించునట్లుగా "ఆమె అతనికి సహాయురాలు" అని సూచిస్తున్నను ఒకరు మరొకరికి లొంగిపోయి జీవించాలనేది సృష్టి సిద్ధాంతం లోని దేవుని భావంతో అంగీకరించబడదు. ఇది సరియైన తత్వం కాదు. వేరే బైబిల్ వాక్యములలో మనము గమనించినట్లయితే విశ్వాసనీయమైన లేదా నమ్మదగిన అన్యోన్య సహకారము అని అర్థం వస్తుంది. సహాయకుడు లేదా సహాయురాలు అనేది దేవునికి సంబంధించినది కాని మగవానికి కాదు. ఉదాహరణకు ఆకాశము వైపు నాకన్నులెత్తి చూచితిని, నాకు సహాయమెక్కడ నుండి వచ్చును? భూమి ఆకాశములను సృజించిన యెహోవా నుండియే నాకు సహాయము వచ్చును" (కీర్త 121:12) దీనిని బట్టి మగవానికి స్త్రీ సహాయకురాలు అనే మాట దేవుని మీద ఆధారపడేదానికి కూడా వర్తిస్తున్నది. ఈ దృక్పదాన్ని బట్టి సహాయకులు అనగా లొంగియుండిన పరిస్థితి కాదు. ఒకరిమీద మరొకరు సహాయానికై ఆధారపడి యుండు పరిస్థితి.

"స్త్రీలు సంఘమునందు మౌనముగా నుండవలెను" అనే గమనిక (1 కొరిం 14:34) మౌనమునకు సంబంధించిన యితర అంశాలను ప్రక్కకు పెట్టి ఒంటరి దృష్టి సారించరాదు. ఉదాహరణకు "అర్థము చెప్పువాడు లేని యెడల అతడు సంఘములో మౌనముగా ఉండవలెను గాని, తనతోను దేవునితోను మాటలాడకొనవచ్చును" (1 కొరింథి 14:28), మరియు ప్రవక్తల విషయంలో ఒకడు మాట్లాడుచున్నప్పుడు మరొకరు మాట్లాడకూడదు. కూర్చొంచియుండిన వారిలో ఎవనికైన ఏదైన బయలుపరపు వచ్చినట్లయితే, మాట్లాడుచున్నవాడు ముగించిన తర్వాతనే కూర్చొన్నవాడు లేచి మాట్లాడవలెను కాని అంతరాయం చేయకూడదు. (1 కొరిం 14:30) ఈ వాక్యముల ప్రకారము ఆరాధన విషయంలో స్త్రీలు మౌనముగా నుండవలెననే దానిని మనము విశాలమైన పరిధిలో అర్థం చేసుకొనవలెను. పౌలు చెప్పిన ఈ బోధ సంఘసమావేశాలలో అచ్చట నున్న పరిస్థితిని బట్టి అది చెప్పబడినది కాని సర్వత్రా అందరికి ప్రతీ ప్రదేశము, సంఘమునకు వర్తించదు. స్త్రీలు బహిరంగంగా మాట్లాడు దానిని పౌలు అంగీకరించాడు (1 కొరిం 1:5). పౌలు చెప్పిన ఈ రెండు మాటల మధ్య మనము తీసుకొనవలసిన అర్థాన్ని మనం తీసుకోవాలి. బైబిల్ కాలము నందు మరియు ఈ రోజున కూడా సందర్భము, సమయం, ప్రదేశము, కారణము అనే అంశాలను అర్థాన్ని బోధించినపుడు పరిగణనలోనికి తీసుకోవాలి.

స్పష్టంగా చారిత్రాత్మమైన సందర్భాలలో వ్రాయబడిన వాక్యముల కారణంగా క్రొత్త నిబంధనలో స్త్రీ పురుష సమన్యాయ అంశం అన్నిచోట్ల ఒకే విధంగా కనిపించదు. వార సత్వ సాంప్రాదాయమును బట్టి చెప్పే వాక్యములు సరియైనవే (ఉదా : భార్యలు భర్తలకు లోబడియుండానీ (ఎఫెసీ 5:21-24 మరియు కొలస్సీ 3:18) ఆదేశాలను యేసు బోధించిన సాంప్రదాయ పద్ధతిలో మరియు పౌలు వ్రాసిన పత్రికలలోని వాక్యముల వెలుగులో హేత్వాత్మకంగా పరిశీలించాలి.

నాయకత్వపు అంశములో స్త్రీగాని పరుషుడు గాని యోగ్యుడుకాదని వానిని నిరోధించాలని బైబిల్ ప్రకారము లేక సంఘ సాంప్రదాయం ప్రకారం సరిపెట్టుకొందుమా? పాత మరియు క్రొత్త మనం చూస్తాము. మిరియాము అనే స్త్రీ ప్రవక్తిని (నిర్గ 15:20) ఆమె అహరోను మరియు మోషేతో పనిచేసింది. దెబోరా అను మరియొక స్త్రీ ఉన్నది. ఈమె మతపరంగాను

మరియు రాజకీయంగాను నాయకురాలు (న్యాయా 4:4); ప్రవక్తిని అయిన హన్న యేసుని యొక్క మెస్సయా అంశమును అంగీకరించి దేవాలయమునందు ఆయన అభిషేకించబడినపుడు ఆయనను దీవించినది (లూకా 2:36) యేసుకు అనేక మంది స్త్రీ పురుష శిష్యులున్నారు. శిష్యులుగా నున్న స్త్రీలలో అనేకులు యేసుని యొక్క ఆర్థిక అవసరాల నిమిత్తం శ్రద్ధ వహించారు.

మగ్ధలీనా అనబడే మరియ ఆమెనుండి ఏడు దయ్యములు వెళ్ళగొట్టబడినవి – హేరోదు గృహ నిర్వహకురాలైన యోన్నా అనే స్త్రీ, కుజా అనేవాని భార్య. మరియు సుసన్న మరియు యింకా చాలా మంచివారికి కలిగిన వాటినుండి ఆర్థిక సహకారాలు నిర్వహించారు.

పునరుత్థానుడైన యేసుకు వీరిలోని చాల మంది స్త్రీలు సాక్షమిచ్చారు. (లూకా 24:22, యోహా 20:11–18); రోమా స్త్రీలు సాక్ష్యం పంచుకొన్నారని వ్రాయబడింది. పౌలుతో పనిచేసిన "ప్రిస్కా" అను సహకారిణి (రోమీ 16:3) మరియు జూనియా అనబడే అపోస్తులైన స్త్రీ (రోమీ 16:7) మొదటి శతాబ్దము నందు క్రైస్తవ సమాజములలో యీ స్త్రీలు నాయకత్వపు పాత్రలను పోషించారు. సంఘ చరిత్రలో క్రీస్తుని గూర్చి సాక్ష్యమిచ్చుచు, లొంగిపోకుండా నున్న కారణంగా అనేకమంది స్త్రీలు చిత్రహింసలనుభవించి హత్య గావింపబడినారు.

ఉదా: పెర్‌పిట్యు మరియు ఫెనిసిటాస్ సమాజసేవకుల్ని, సమాజ ఆదేశాలను చరిత్రలో ప్రభావాన్ని చూపిన భాష్యముల ద్వారా "పురుషత్వము" మరియు "స్త్రీత్వము" అనే అర్థాన్ని సంఘము అద్దంలో పెట్టి పరిశీలిస్తుంది. సంఘము యొక్క మౌనము మరియు శక్తి హీనతలు క్లిష్టమైన అంశములు. సంఘము యొక్క ఆశయాలలోనే ఇంతవరకు ప్రయోగించబడని వేదాంత సాధనాలు వున్నాయి. స్త్రీలను మూలనబెట్టి, సాంప్రదాయ మరియు సామాజిక విధానాలలోని పురుషుల ఆధిపత్యమునకు పీటలు వేస్తుంది. ఇందువలన స్త్రీలకు ప్రాధాన్యత కొరవడుతునే వుంది.

- బైబిల్‌కు అద్దం పట్టని అసంగత, అభివృద్ధి నిరోధక, తత్వాలను కొనసాగిస్తున్న అంశాల విషయంలో మనము ఒక సంఘంగా ఎలా స్పందించగలము?
- బైబిల్ వృత్తాంతములపై ఆధారపడి స్త్రీ సమన్యాయమును సంఘ ప్రసక్తిలో ఆచరించబడేదానిని ఎక్కడ, ఎలా నీవు చూస్తున్నావు?

## సందర్భానుసారమైన కార్యాచరణ పథకాలకు సాధనములు మరియు మార్గదర్శకాలు

మంచి బుద్ధిని నేర్పించుట మరియు బాధ్యత: వ్యవస్థాపరంగా అనుసరించుట మరియు కార్యక్రమాలను గూర్చి బోధించు బాధ్యతను సమాజ ఆఫీసుచేపడుతుంది. పురోగతి సమీక్షా నివేదిక జనరల్ సెక్రటరీ ద్వారా రూపొందించబడి కౌన్సిల్‌కు సమర్పించబడుతుంది.


ఎల్.డబ్ల్యు.ఎఫ్ చేయు స్త్రీ సమన్యాయమనే విభాగము లూథరన్ సంస్థలన్నింటిలో అమలు జరిగేందుకు కావలసిన సాధనములను మరియు మార్గదర్శకత్వమును అందిస్తుంది. కొన్ని ఆచరణాత్మసాధనాలు ఆజ్ఞాపించబడడం కాకుండా సలహా విధానంగా యివ్వబడతాయి. అని స్థాయిలలోని నాయకుల మధ్య, వర్గాలమధ్య మరియు సిబ్బందిలోను వరల్డ్ సర్వీసు కంట్రీప్రోగ్రామ్స్ నందున్న పాత్రలు మరియు బాధ్యతల్ని ఇది పెంపొందిస్తుంది.

అన్ని స్థాయిలలో స్త్రీ సమన్యాంమనే లక్ష్యాన్ని సాధించేందుకు ఎల్.డబ్ల్యు.ఎఫ్ స్ట్రాటజీ 2012– 2017 నందు ఆమోదించబడిన ప్రకారము ప్రజలందరి ఆత్మగౌరవము, న్యాయము, కనికరము, ఏకత్వము, పాలుపంచుకొనుట, విబేధము యెడల గౌరవము, తేటతనము మరియు బాధ్యతలకు ఎల్.డబ్ల్యు,ఎఫ్ కట్టుబడి యుండి లక్ష్యము కుంటిపడకుండా చూస్తూ ముందుకు నడిపిస్తుంది.

## సందర్భానుసారమైన లెక్కింపు:

ఏ వేదాంతపు సంస్థ అయినా, మానవతాసేవ సంస్థయైనా లేదా అభివృద్ధి చేయు సంస్థయైనా విభిన్న సందర్భాలకు పేర్లు పెట్టడం, వివేచనతో పరిశీలించడం వాటి మొదటి కార్యక్రమంగా చేస్తాయి. ఏ సంస్థ పరిధిలోని కార్యక్రమాల పనిని నడిపించుటకు వాటి పోలసీని అభివృద్ధి చేసుకొనుటకు

మెథడాలజీ అనే పద్ధతిని అనుసరిస్తాయి. స్త్రీల, పురుషుల, అబ్బాయి, అమ్మాయిల మరియు సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక సందర్భాలలో వారివారి యొక్క జీవితానుభవాలను ఈ మెథడాలజీ చాలా శ్రద్ధగా విని గ్రంథస్తం చేస్తారు. ఇలా లెక్కించే విధానం ప్రకారం ప్రపంచదేశాలలో అనేక ప్రదేశాలలో చాలా మట్టుకు స్త్రీలకు వ్యతిరేకత కలుగుతుంది. అన్యాయం జరుగుతుందని అనే నివేదిక మనకు విచారాన్ని కలిగిస్తుంది. సమన్యాయాన్ని సాధించాలంటే మగవారితో భాగస్వామ్యాన్ని స్త్రీలకు కల్పిస్తు స్త్రీలను నియోగించడం తప్పనిసరి. సమాజ వ్యవస్థలు సంస్కృతులు స్త్రీలకు అన్యాయం చేస్తున్న అనుభవాలు నేర్పించే విషయమేమంటే ఇవన్ని అసమాన శక్తి సంబంధాల కారణంగానే జరుగుతూవున్నాయి. కనుక ఈ సందర్భాలకు స్పష్టమైన పేర్లు పెట్టడం, శక్తి సంబంధాలు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడం, చేయాలి. స్త్రీలు ఎంతమంది ఏయే స్థాయిలలో నియోగించబడ్డారో విశ్లేషణను పరిశీలించాలి. వీటిద్వారా పొందిన జ్ఞానాన్ని బట్టి లెక్కింపు ప్రక్రియలో గట్టి వ్యూహాత్మక విధానాలను నిర్దేశించాలి.



**లింగ విశ్లేషణ అనగా:**

- స్త్రీలు మరియు పురుషుల మద్యనున్న వైషమ్యాలను అర్థంచేసుకొనే ఒక సాధనం
- సాంఘికమైన, ఆర్థికమైన, రాజకీయపరమైన మరియు మతపరమైన అసమానతలను, అన్యాయాలను, విబేధాలను

పరిశీలించునది.

- శ్రామిక విభజన లోని అంశాలను మరియు స్త్రీ పురుషులకు సంబంధించిన నిర్వచనాలను గుర్తించే ఒక సాధనము వారి యొక్క సామాజిక స్థితి, శారీరకమైన అవసరాలు, ఆర్థిక పరిస్థితులు జాతి లేక లింగపరమైన గుర్తింపులలోని విబేధాలను పరిగణలోనికి తీసుకొని సమన్యాయమును సాధించుటకు ఇది ఒక భాగముగా తోడ్పడుతుంది.

లింగ విశ్లేషణ ద్వారా ఆశించే ఫలితము ఏమనగా అసమాన శక్తి సంబంధాలను న్యాయమైన సంబంధాలుగా స్త్రీ పురుషుల మధ్య మరియు అమ్మాయి అబ్బాయిల మధ్య నెలకొల్పుట అందువలన దీనికి అవసరమైనది ఏమనగా:

- స్త్రీలను వేరుగా పురుషులను వేరుగా ఎంతమంది మరియు ఎంత నాణ్యత కలిగియున్నారో ఆ జాబితాను తయారు చేయడం, దీనిద్వారా ప్రైవేటు (వ్యక్తిగత) మరియు పబ్లిక్ (గవర్నమెంటు) రంగాలలో లింగానికి సంబంధించి ఏ అసమానతలను కలిగియున్నారో వాటిని గుర్తించడం
- గణాంక వివరాల ద్వారా ప్రాజెక్టుల యందు, ప్రోగ్రామ్సనందు జోక్యం చేసుకొనే విధానాన్ని రూపొందించుకోవాలి.
- లింగ విశ్లేషణ సాధనములను వుపయోగించి, లెక్కింపులపై ఆధారపడి ఉనికిలో నున్న వనురుల, ఉపకార ప్రయోజనములను ఒక పద్ధతిలో కట్టుబాటు చేయాలి. పోలసీని ప్రకటిస్తూ అసమానతలను తొలగించి సమానత్వపు చర్యలను పెంపొందించాలి.

## పాలు పంచుకొనే విధానము:

లింగపరమైన హింసను తక్షణమే వ్యతిరేకించవలసి యున్నది. లింగపరమైన సమస్యలను తీవ్రంగా ఆలోచించి, చర్చించి మార్పు కలిగించే విధానాన్ని పెంపొందించి స్త్రీ సమన్యాయాన్ని సాధించాలి. పితృస్వామిక మరియు ఏకత్వము చూపని గుర్తింపులను, ప్రస్తావనలను సంఘములను మరియు బాహ్య సమాజములోను విమర్శించి సవాలుగా ఎదిరించవలెను. ఉనికిలో వున్న భాగస్వామ్యాలను బలపరుచుట మరియు నూతనంగా ఇంకనూ స్థాపించబడుట చర్చలకు మరియు పరివర్తన చేయుటకు చాలా ప్రధానమైనది. సమాజములోను, కుటుంబాలలోను, సభ్య సంఘాలలో మరియు ఎల్.డబ్ల్యు.ఎఫ్ కు సంబంధించిన అన్ని రంగాలలో మరియు సార్వత్రిక (ప్రపంచవ్యాప్త) క్రైస్తవ సంఘాలలోను ఈ చర్చలు జరుగుట చాలా ప్రధానమైనది.పూర్తి స్పష్టతను చేయుదిశగా యీ సమన్యాయమును చేయుట మౌలికంగా ఆవశ్యకమైనది.

ఆచరణాత్మక స్థాయిలలో, సభ్యసంఘాలలో, కార్యక్రమాలో మరియు ప్రణాళికలలో స్త్రీ పురుషులు సమానంగా పాలుపంచుకొనుట నెరవేరబడుచున్నది.

- స్త్రీ పురుషులు ప్రసంగించుకొనడానికి కావలసిన వేదికలను మరియు సందర్భాలను యిది కల్పిస్తుంది. ప్రత్యేకించి మాట్లాడుకోవడానికి శ్రద్ధగా ఆలోచించుటకు, ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి, వారి వాస్తవాలను, వారి అనుభవాలను తలంపులను కలుగ జేసుకొనుటకు ఇది అన్ని అవకాశాలను అందిస్తుంది.
- స్త్రీ పురషుల మధ్య భాగస్వామ్యాన్ని మరియు సయోధ్యను నిర్మించుటకు సంఘర్షణ నిచ్చు తీర్మానాలకు సంబంధించి అవగాహనకు సాధనములను మరియు మెథడాలజీని అందించు కార్యక్రమాలను ఇది చేస్తుంది.
- కార్యక్రమాలు మరియు పథకాల రంగాలలో స్త్రీ పురుషులు మరియు అమ్మాయి అబ్బాయిల అవసరాలు మరియు వ్యూహాత్మక ఆసక్తులకు సమన్యాయం చేయాలి. వారి ఉత్పాదక మరియు పునరుత్పాదక పాత్రలలో యిరువురు సమానంగా కనిపించాలి.

## లింగన్యాయమును విమర్శనాత్మకంగా పరిశీలించుట:

లింగన్యాయమును విమర్శనాత్మక ప్రాధాన్యతగా ప్రకటించుట రాజకీయంగా మరియు వ్యూహాత్మకంగా తీసుకోబడిన నిర్ణయము అనగా ప్రతీ ప్రక్రియ, నిర్మాణం, ప్రణాళిక, కార్యక్రమం మరియు పథకం లింగన్యాయమునకు కట్టుబడి యుండాలి. అంతేగాక ప్రణాళికలయందు, అమలు చేయుటయందు, హెచ్చరించునపుడు, నివేదించుట యందు

మరియు మొత్తము సంస్థ చేపట్టిన కార్యాలను లెక్కించు విధానంలో మెథడాలజీ ప్రక్రియకు కట్టుబడి యుండాలి. నిర్ణయాలను చేయు సభలు, సమావేశాలలో ఈ లింగ విశ్లేషణ ఒక ప్రధాన సూత్రంగా , ఒక ఉద్ధేశపూర్వక నిర్మాణాత్మకంగా ఒకే వరుసలో నుంచబడాలి.

యు.ఎన్.ఒ విడుదల చేసిన నిర్వచనంలో లింగన్యాయమును ప్రధాన ఉద్దేశంగా స్త్రీలకు సమహక్కుల్ని యిచ్చింది. ఈ విధంగానే ఇ.సి.ఒ.ఎన్.ఒ.సి అగ్రీడ్ కన్‌క్లూషన్స్ 1997 చేసింది. స్త్రీ పురుషులకు సంబంధించి అన్ని అంశాలలో లోనున్న సూచనలను లెక్కిస్తూ ఏర్పచబడిన కార్యాచరణలలోనైన---స్త్రీలు మరియు పురుషులు సమానమైన ప్రాతిపది కన ప్రయోజనాన్ని పొందాలి. అసమానత పాటించరాదు.

సమాజ ఆఫీసులోనికి సమన్యాయ సిద్ధాతం ప్రధాన లక్ష్యంగా నెరవేర్చబడుటకు ఈ దిగువ కొన్ని సూచనలు యివ్వబడి నాయి.

1. కార్యక్రమాల సంఖ్యను, ప్రదేశాలను మ్యాప్ విధంగా ఒక చార్టుపై చిత్రీకరిం చాలి. చట్టాల్ని యితర సాధనము లను, దస్తావేజులను, మానవవనరుల విధానాలను భాషా విధానాలను పునః సమీక్షించాలి. దీనికి లింగ న్యాయమే ఒక విశ్లేషణ సాధనం.
2. స్త్రీలు, పురుషుల యొక్క సంఖ్య మరియు నాణ్యతలను వివరించే జాబితాను చేయాలి. ఎవరెవరు, ఎంతెంత ప్రయో జనాన్ని, ప్రభావాన్ని పొందుతున్నారో నివేదించాలి.
3. ఈ ప్రక్రియను వివరించడానికి సంస్థ లోని బాధ్యత గల వ్యక్తులు లేదా వర్గా లపై దృష్టి కేంద్రీకరించి వివరింపుము.
4. లింగ న్యాయముపై వేదాంతపు ఆలోచన లను ప్రోత్సాహింపుము

## సామర్థ్యపు అభివృద్ధి:

స్త్రీలకు మరియు పురుషులకు నాయ కత్వపు అంశములందు మరియు నిర్ణయాలు తీసుకొను విభాగములందు పాలు పంచు కొనుటలో సమాన అవకాశములు ఉండా లనేది ప్రధానము. సంఘమునందు మరియు సమాజమునందును వీరిపాత్రలను సమా నంగా గౌరవించుట అనగా విధులను మరియు బాధ్యతలను సమానంగా నెరపుట కొరకే, మరియు వారివారి సమాన హోదాలో వారికొరకు వారే ప్రాతినిధ్యము చేసుకొనుట కొరకు ఈ విధంగా సంఘము ఒక మాదిరిని ముందు పెడుతుంది చేసే బోధనలన్నియు క్రియలతో సమన్వయంగా వున్నాయని చూపి స్తుంది.

స్త్రీ మరియు పురుషుల సామర్థ్యములను బలపరుస్తూ, వ్యవస్థయంతయు సమన్యాయ ఆచరణకు మరియు లక్ష్యానికి కట్టుబడి యున్నదని చూపిస్తుంది. విభిన్నమైన ప్రాదేశిక చట్టాలున్న సమాజములలో సామర్థ్యపు అభి వృద్ధి అంశాన్ని అనేక స్థాయిలలో వృద్ధి చేయ డం జరుగుతుంది.

స్త్రీ సమన్యాయ దృక్పథంలో సామర్థ్యా లను బలపరుచుకొనుటకు వ్యూహములు.

1. అవగాహన ప్రజలలో బాగా పెంచాలి. గృహహింస, స్త్రీలను శక్తి హీనులను చేయు హింస మొదలగునవి ఎదుర్కొన బడాలి.
2. మగవారిపై దృష్టిపెట్టాలి. వివిదరకాలైన మగవారిని వేరువేరుగా గుర్తించాలి. స్త్రీ పురుషులు జన్మత: లింగపరమైన జీవు లుగా కాకుండా సమానహక్కులు అనుభ వించాల్సిన వారిగా వ్యవస్థాత్మకంగా గుర్తించబడాలి.
3. బైబిల్ అధ్యయన వర్గాలను ప్రోత్సాహిం చాలి. లింగపరమైన సమస్యలపై పరి శుద్ధ లేఖనములను ఆధారంగా తీసు కొని న్యాయంకొరకు ఆవేశపూరితమైన చర్చలు జరపాలి.
4. సెమినార్స్‌లో వేదాంత బోధనా సంస్థ లలో సమన్యాయ సిద్ధాంతమును సమ్మేళ వింపు చేసి బోధనా కార్యక్రమాలన్నిం టిలో దీనిని ఒక తప్పని సరి అంశంగా చేర్చాలి.
5. ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవకులు, మానవతా సేవకులు, పాస్టర్లు, దేవా లయపు సిబ్బంధి వారికందరికి సామాన్య స్థాయి మరియు ఉన్నత స్థాయిలలో తర్ఫీదునివ్వాలి. వారు సమన్యాయ సిద్ధాంతం అమలు యెడల ప్రత్యేక శ్రద్ధ చూపించారు మరియు సంఘము లోన మరియు బయట అన్యాయాలను విమ ర్శించాలి.

[11] Cf. LWF Strategy, op. cit. (note 9.)

6. సంఘములో స్త్రీలు అభిషేకించబడిన పరిచర్య చేయుటకు గాను వేదాంతపు కళాశాల విద్యలలో స్త్రీలు ప్రవేశించి, నేర్చుకొని, యోగ్యతాపత్రాలను పొంది, సేవచేసేందుకు గాను వారికి ప్రేరణలను కలిగించి ప్రోత్సాహాన్ని యివ్వాలి.
7. ఈ సిద్ధాంతముపై మెలకువగానుండి అన్యాయాలను ఖండించేందుకు వార్తా సాధనాలైన మీడియాను వినియోగించుకోవాలి.
8. యౌవనస్థులైన స్త్రీ నాయకత్వం కొరకు వారి సామార్థ్యపు నిర్మాణాన్ని ఒక లక్ష్యంగా తీసుకొని ప్రత్యేకమైన శ్రద్ధతో వృద్ధి చేస్తుండాలి.
9. స్త్రీ పురుషులిద్దరూ లింగన్యాయమనేది ప్రతీ మనిషికి సంబంధించిన సమస్యగా లేదా ప్రసక్తిగా పరిగణించాలి. కలిసి విద్య నేర్చుకొనేందుకు, ప్రత్యేకమైన సమాచారాన్ని తెలుసుకొనే శిక్షణా తరగతులను సిబ్బంధి పరివారముతో కలిసి, వ్యవస్థలను సువిశాలపరుస్తూ ప్రోత్సాహించాలి.
10. వ్యవస్థ నిర్మాణమంతటియందు, అన్ని స్థాయిలలోను స్త్రీ పురుషులకు సమాన అవకాశములు ఉద్ధరించబడుతున్నాయని పరిశీలించి, నిర్ధారించుకోవాలి.

## వ్యవస్థాపూర్వకమైన ఏర్పాట్లు:

ఎల్.డబ్ల్యు.ఎఫ్ యొక్క ఏకత్వపు సమాజము (ముఖ్య ఆఫీసు) నందు ఐకమత్యము మరియు విబేధము రెండును వున్నవి. ఇది ఉద్దేశపూర్వకంగా అభివృద్ధి వ్యూహములందు మరియు కార్యాచరణ పధకాల అమలు నందు స్త్రీలను నియోగించి ఎన్నో సంస్కృతులందు, వివిధ వయస్కుల మధ్య, సాధారణ సంఘ సభ్యులయందు మరియు అభిషేక వర్గాలందు సంఘమునందు మరియు సమాజము యొక్క అన్ని విభాగములయందు చేపట్టబడిన నూతన విధానముల ద్వారా నాయకత్వపు పంపకం జరుపుతుంది.

ఏకత్వభావన ఆచారములయందు సమాజము పాష్టర్లకు సంబంధించిన కొన్ని సూచనలు వున్నాయి. తరతరాల నుండి సాంప్రదాయంగా వస్తున్న పారంపర్య పురుష ఆధిపత్యాన్ని బోధనల ద్వారా క్రియారూపంగా నిర్మూలించాలి. దేవుని ప్రజలందరికి బాహాటమైన, మరుగులేని మంచి ఆతిధ్యపు ఆహ్వానాలు వుండాలి. ఈ విధంగా సంఘము జీవింప జేయాలి కనుక ఏకత్వము మరియు విభిన్నత్వము రెండునూ రెండు మూల సూత్రములవలె పురోగమిస్తున్న సమాజమునందు ఉన్నాయి. ఇది వీటిని క్రీస్తునందు ఏకత్వముగా నిర్వహిస్తుంది.

స్త్రీల యొక్క తలాంతులను నాయకత్వపు స్థాయిలలో హత్తుకోవలసియున్నదని, పరిపాలనారంగ నిర్మాణములందంతటా ఏకత్వము పెంపొందించబడాలని అందుకు కావలసిన చర్యలన్నింటిని తీసుకోవాలని, అవసరమైన యంత్రాంగములను సృష్టించాలని అసెంబ్లీ చేసిన నిర్ణయాలు రూఢి చేస్తున్నాయి. కోటా పద్ధతి ఒక నిర్మాణాత్మమైన యంత్రాంగం ఎన్నో రకాలుగా ఉనికిలోనున్న అవాంతరాలను ఎదిరించడానికి నిర్మూలించడానికి సృష్టించబడింది. సమాన యోగ్యతల ఆధారంగా సమానపాలు పంపులు స్త్రీ అందుకోవాలన్నదీ దీని లక్ష్యం.

నాయకత్వపు విషయంలో ఈ సిద్ధాతం నిరంతరం కొనసాగుతున్న దిద్దుబాటుకు మరియు సమాజ మార్పుకు ఒక సూచకక్రియ స్త్రీలకు అభిషేకము నిచ్చునది మా వేదాంత ధృవీకరణ అభిషేక పరిచర్యయందు స్త్రీలను సమ్మేళనము చేయునది ఆచార్యాధిస్థాయిలలో స్త్రీ పౌరసత్వ నిర్మాణమునకు ఒక పునాది. సంఘములన్నిటియందు సమన్యాయాన్ని సాధించుటకు ఒక ప్రధాన మెట్టు.

1. చర్చల ద్వారా మరియు ప్రోత్సాహరణల ద్వారా సంఘసభ్యులు మరియు సమాజముల ప్రవర్తన మార్పు (వైఖరి మార్పు) ను పెంపొందించుము.
2. సమాజము ఆఫీసునందు 2012సం॥ నుండి స్త్రీ పురుషులకు సమాన జీత భత్యములను యిచ్చుచుండుట – నిరంతర కొసాగింపు.
3. స్త్రీ సమన్యాయ సూత్రంగా 11వ అసెంబ్లీ తీర్మానం ప్రకారం ఎల్.డబ్ల్యు.ఎఫ్ సిబ్బంధి, కార్యక్రమాలు, వర్గాలన్నింటిలో ఏకత్వపు పాత్రలను పోషించుట, ఏకత్వపు ప్రాతినిధ్యములను యిచ్చుట చేస్తున్నాము.
4. అధికార దుర్వినియోగం, లైంగిక దోపిడీల దురాచారములను ఖండిస్తూ ప్రవర్తనా నియమావళిని ఎల్.డబ్ల్యు.ఎఫ్ నందు స్థాపించి అమలు చేయబడు

చున్నవి. ఈ చట్టానికి ఎవరూ మినహా యింపు కాదు. ఇదే చట్టం ప్రవర్తనా నియమావళి సభ్య సంఘములన్నిటి యందు మరియు సంబంధిత వ్యవస్థ లన్నింటికి సంబంధించి అన్వయించబడి నది.

5. సమాజమునందు మరియు భాగస్వామ్య వ్యవస్థలయందు ఖర్చులు చెల్లింపులకు సంబంధించిన ఆడిట్‌ను అమలుపరు చుట చేస్తున్నాము.
6. సంస్థయొక్క బడ్జెట్, ప్రణాళికలు, కార్య క్రమాలు సమన్యాయ బద్ధంగా నుండాలి.
7. సంస్థయొక్క అధినాయక సిబ్బంధి వర్గంలో (సమాజ ఆఫీసు, సభ్యసంఘాలు భాగస్వామ్య సంస్థలు) సమన్యాయ విధాన చర్యలను సంయమనం చేయ డానికి, లక్ష్యం వైపు నడిపించడానికి సభ్యులను వ్యక్తిగత బాద్యుల్ని చేస్తుంది.
8. నాయకత్వపు అంశాలలో మరియు నిర్ణ యాలు తీసుకొనుటయందు స్త్రీ పురుష లకు సమానపాత్రను ధృవీకరించుట.

## క్షేమమైన స్థానాలు మరియు స్వస్థతనిచ్చు సమాజాలు:-

లింగపరంగా చేయబడే ప్రతీ హింసాత్మక క్రియ దైవస్వరూపములోనున్న సృష్టికి హాని కలిగించుటయే మరియు న్యాయమైన సం బంధాలతో జీవించవలసియున్న విశ్వాసుల సమాజమును అతిక్రమించుటయే. అందు వలన మౌనము పాటించరాదు. బాధితులైన వారికి క్షేమకరమైన స్థలములను మరియు స్వస్థత చేకూర్చు ప్రక్రియలను సంఘ నాయకులు చేయాలి. స్వస్థత పరిచర్యలందు బ్రతికి బయటపడిన వారికి నాయకులైన స్త్రీ పురుషులు అన్యోన్య సహాయ సహకారాలతో న్యాయం చేకూర్చాలి. లింగపరమైన హింసా త్మకులను నేరబాధ్యుల్ని చేయాలి. హోలిస్టిక్ మిషన్ మరియు పరిచర్య ఈ కార్యక్రమాన్ని చేస్తుంది. అనగా దీనియందు బాధితులౌతున్న మగవారు కూడా ఆదరించబడతారు. ఎలా మగవారు కూడా, ఎన్ని విధాలుగా బాధితు లౌతున్నారో వాటిని కూడా చర్చించడం జరుగుతుంది.

లింగపరమైన హింస, దౌర్జన్యం అనేవి ఎంత పద్ధతి పూర్వకమైనవైననూ, సాంప్ర దాయక పూర్వకమైననూ లేదా చాలామంది ఆమోదకరంగా ఎంచుతున్ననూ ఎన్నో సంద ర్భాలలో యివన్నియు నేరములు మరియు పాపములు. ఇవి క్రీస్తు సువార్తకు వ్యతిరే కములు. లింగపరమైన హింసను ఒక విశ్వాస సూత్రంగా విమర్శించడానికి అంశాలు:

1. ఎక్కడెక్కడైతే అనగా, చట్టము, ప్రజా విధానం, సాంస్కృతిక విధానం, పాది రుల ఆచారములు స్త్రీ సమన్యాయమును పాటించకపోవడం లేక వ్యతిరేకంగా నున్నట్లయితే, క్రొత్త ఆచారములను, క్రొత్త చట్టములను క్రొత్త ప్రజావిధానాలను స్త్రీ సమన్యాయమునకు అనుగుణంగా మరియు నిర్దేశించువాటిని అభివృద్ధి చేయుము.
2. స్త్రీలకు మరియు పురుషులకు, అమ్మాయి, అబ్బాయిలకు క్షేమకరమైన స్థలాన్ని పొందుపరచే కార్యక్రమాలను చేయుము. స్త్రీలపై హింస జరగకుండా నిరోధించుము. అత్యవసర కాలము లందు, ఆశ్రయాలు, శిఖరాలు, గుడా రాల నివాసములలోను లింగపరమైన హింస లేకుండా చేయుము.
3. వ్యవస్థాపూర్వక అన్ని సంబంధాలలోను, వ్యూహాత్మకకార్యాలలోను, యితర విశ్వ క్రైస్తవ సంస్థల నాయకత్వపు అంశాల లోను, పౌర సంబంధ వ్యవస్థలలోను, సంబంధిత యునైటెడ్ నేషన్స్ సహాయక సంస్థలలోను, మరియు ప్రభుత్వ సంస్థల లోను స్త్రీ సమన్యాయమును పెంపొందించి, బలపరుచుట
4. ఎల్.డబ్ల్యు.ఎఫ్ యొక్క కార్యాచరణ పథకాలలో సంఘములకు సంబంధించి స్త్రీలపై హింస చేయరాదనే నినాదమును సమ్మేళనం చేసే కార్యక్రమాలు చేయాలి. సంఘము యొక్క సమాజసేవలలోను, బైబిల్ సందేశాలను విస్తృతమైన పరిధిలో ఆలోచించుట, దీర్ఘకాలం నీతులు ప్రవచించుట, దేవాలయమును ఒక క్షేమ మైన స్థానముగా నుంచుట, పౌరసమాజ ములు మరియు ప్రభుత్వ వ్యవస్థలతో కలిసే కార్యక్రమాలను నిర్వహించుట చేయాలి.

## ఒకరికి ఒకరు బాధ్యత వహించే వ్యవస్థలు మరియు యంత్రాంగములు:-

అన్యోన్యమైన బాధ్యత మరియు బాహాట

వైన సమాచారమలు ఒకదానికి ఒకటి సంబంధం కలిగి వుంటాయి. లింగపరమైన హింసను గుర్తించే కార్యక్రమాలు మరియు సంస్థలు క్రమంగా పనిచేస్తూ ఒకరితో మరొక రికి ముడిపెట్టబడిన బాద్యతను చూపిస్తాయి. ఇది చాల అవసరము. ఎందుకంటే ఈ క్రియలు వేదాంతపు సూత్రములకు మరియు విధాన నిర్ధేశకాలకు పోలికనివ్వాలి – సరి జోడుగా పని చేయాలి. బాధ్యతలను వహింపచేయు సూత్రములు, పరంపర కార్యాలు మరియు యంత్రాంగాలు ఆంత రంగిక మరియు బాహ్యాంతర భాగస్వాములకు చేరువలో నుండాలి మరియు తేటతెల్లముగా నుండాలి. పొరుగు వానిని ప్రేమింపుము అనే క్రైస్తవ స్వాతంత్ర్యములో యీ అన్యోన్య బాధ్యత వ్రేళ్ళను నాటుకొన్నది.

ప్రతీ వ్యక్తికి ఆత్మగౌరవం మరియు హక్కు లకు యోగ్యుడు మరియు అంతర్జాతీయంగా ప్రకటింపబడిన మానవహక్కుల ప్రామాణి కతలో స్వతంత్రత కలిగియున్నాడు. యేసు చేసిన పరిచర్యననుసరించి, పేదలు హిం సించబడినవారు, వెలివేయబడినవారు మరియు శక్తిహీనులకు న్యాయం చేకూర్చ బడాలని ఆజ్ఞగా మనకు యివ్వబడినది. ఈ నిమిత్తము న్యాయమును వాదించుటకొరకు, అంతర్జాతీయ మానవహక్కుల చట్టం పద్ధతిని పరిగణనలోనికి తీసుకొని క్రైస్తవ సంఘాలు మానవుల వ్యక్తిగలమైన ఆత్మగౌరవం కొరకు శ్రద్ధ వహించాలి మరియు సామాజిక మార్పు నకు సంఘము ఆవశ్యకమైన సహాయకులుగా సేవజేయాలి.



మానవుని ఆత్మగౌరవం నుండి మానవ హక్కులు వస్తాయి. ఏయే దేశాలలో ప్రజలు హింసను అనుభవిస్తూ, సాయుధ సంఘర్షణల కారణంగా బాధితులౌతున్నారో వారి కొరకు సంఘము అంతర్జాతీయ మానవతా చట్టం గౌరవించబడాలని ప్రార్థించాలి. దీని యందు లైంగికపరమైన అత్యాచారములు, దౌర్జన్యాలు కూడా ఒక భాగముగానే పరిగణించాలి.

ఇలాంటి విభిన్న అవసరాలు, ఆసక్తులు, హక్కులను విస్మరిస్తే లేదా అలక్ష్యం చేస్తే ప్రజలు వారి రక్షణ విషయంలో, తీవ్రమైన మానవతాప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి అనే విపత్తులలోకి గురియైపోతారు. ఇలాంటి ఉపద్రవాలు లేదా అత్యవసర పరిస్థితి వస్తున్న ప్రారంభంలోనే స్త్రీ సమన్యాయమునకు అధికారపూర్వకమైన హామీలు సాధించుకోవాలి. వీరికి అన్నివిధాల మానవతా సహాయం చట్టపరంగా లభ్యం కావాలి. లేకపోతే పరిస్థితి నాశనకరంగా మారిపోగలదు.

**పాటించవలసిన వ్యూహాత్మక అంశములు:**

1. రాజ్యాంగచట్టములు, ప్రభుత్వశాసనాలకు సంబంధించిన అవగాహనను చైతన్యవంతం చేయాలి. యు.ఎన్.ఒడంబడికలు, అంతర్జాతీయ మానవహక్కులు, సి.ఇ.డి.ఎ.డబ్ల్యు, యోగ్యకర్త సిద్ధాంతములు, యు.ఎన్ రిసల్యూషన్ 1325, జెనివా కన్వెన్షన్స్ మరియు ఎడిషనల్ ప్రోటోకాల్స్ మరియు ప్రాదేశిక శాసనాలైన బెలెమ్‌డో పారావంటివి వాటిపై ప్రజలలో చురుకైన అవగాహన తేవాలి.
2. అభివృద్ధి చేయుటయందు (ఆర్.బి.ఎ) హక్కుల ఆధారిత అన్వయింపులను పెంపొందించాలి.
3. ఈ సమన్యాయ సాధన కృషిలో భాగంగా మానవతా సిద్ధాంతములను మరియు ప్రవర్తనా నియమావళిని అమలు జరిగించాలి. అన్ని విధాల జరుగుచున్న లైంగిక దోపిడీ, సెక్సు ఒత్తిడిలు అధికార దుర్వినియోగములను అరికట్టాలి. స్త్రీల ఆత్మగౌరవాన్ని ఇనుమడింప జేయాలి.
4. స్త్రీ సమన్యాయ విధానం గూర్చి అత్యవసర పరిస్థితుల నిర్వహణ తర్ఫీదులను ప్రోత్సాహించాలి.
5. కార్యక్రమములయందు "ఎవరికీ హాని కలుగరాదు" అనే నినాదాన్ని అమలు చేయాలి.
6. స్త్రీలకు అన్నింటిలో సమాన అవకాశములు కల్పించబడాలి మరియు ప్రణాళికలు, కార్యక్రమాల నిర్వహణలయందు వనరుల పంపిణీలో సమభాగస్వామ్యము నివ్వాలి.



# ప్రత్యేక పదాలకు అర్ధాలు

**జెండర్** అనగా లింగము. ఒక వ్యక్తి స్త్రీ లింగమా లేదా పురుషలింగమా అని చెప్పునది. సమాజంలో నున్న వనరులు, శక్తి వినియోగ అవకాశాలు, ప్రజావైఖరిలో సమాజంలో నిర్మాణమైయున్న విబేధాలను జెండర్ తెలియజేస్తుంది. సామాజిక కార్యక్రమాలలో సంబంధాలలో స్త్రీ మరియు పురుషుల మధ్య నున్న విబేధాన్ని కూలంకుశంగా చర్చిస్తుంది. ఇవ్వబడిన ఒక సందర్భములో, స్త్రీల నుండి లేదా పురుషులనుండి దేనిని, ఎంత వరకు మనము ఆశించవలచ్చు, వినియోగించగలము అనేదానిని జెండర్ నిర్ణయిస్తుంది. ఎన్నో సమాజాలలో స్త్రీ మరియు పురుషుల మధ్య విబేదములు మరియు అసమానతలు వారు తీసుకొను పాత్రలలోను, యివ్వబడిన విధులలోను, చేపట్టిన కార్యక్రమాలలోను, వనరులు లభ్యత మరియు నియంత్రణలోను నిర్ణయాలు తీసుకొనే శాసన విభాగములయందును స్త్రీలకు జరుగుచున్న అన్యాయాన్ని జెండర్ పరిశీలిస్తుంది.

**జెండర్ విశ్లేషణ:** ఏ సందర్భములలోనైనా స్త్రీ పురుషుల మధ్య వాస్తవంగా నున్న వైషమ్యాలను అర్ధం చేసుకోవడానికి విశ్లేషణ ఒక పరికరంలా వుపయోగపడుతుంది. ఇదే వైషమ్యం మరొక సందర్భములో మరొక విధంగా స్త్రీ పురుషుల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుంది. అసమానతలకు గురి చేస్తుంది. స్త్రీయైనా లేక పురుషుడైనా తేడా లేకుండా ఒక సమస్యవలన ప్రతీవాడు బాధితుడు కాగలడు.

**జెండర్ సమతూకం (బేలన్స్):** స్త్రీలు మరియు పురుషులు ప్రతీ కార్యక్రమం, ఉద్యోగాలు, నాయకత్వాలు మొదలగు అన్నింటిలోను సమాన ప్రాతినిధ్యం మరియు సమాన పాలు పంపులు కలిగియుండాలి.

[12] **www.**actalliance.org/resources/policies-and-guidelines/gender/ACT%20Gender%20Policy%20approved%20by%20GB%2006%20Sept%202010.pdf.view

**జెండర్ డిజ్ ఏగ్రిగేటెడ్ డేటా**: ఇది సంఖ్యను గూర్చి చెప్పదు. వ్యక్తిగత లేదా విడిగానున్న దానిని తెలియపరుస్తుంది. ఉదాహరణకు నాణ్యత విశ్లేషణ – గణాంక సమాచారము.

**జెండర్ మరియు సెక్స్ డిస్ ఎగ్రిగేటెడ్ డేటా కంబైన్డ్**: స్త్రీ పురుషులను గూర్చి సేకరించిన మొత్తం సమాచారము మరియు వారికి వీరికి నడుమ తేడాను చూపించు లెక్కలు నేయడమనే విధానం ద్వారా పోల్చుట యనే లింగ విశ్లేషణను చేయగలము. సేకరించబడిన సమాచారము మరియు క్రమమైన విశ్లేషణా పరిశీలనతో మొత్తం జనాభాపై మానవతా ప్రతిస్పందనలు ఏలా ఎంత మట్టుకు ప్రభావాన్ని చూపిస్తున్నయో అర్థం చేసుకోవచ్చు.

**జెండర్ సమానత్వము** అనగా స్త్రీలు పురుషులు, అమ్మాయిలు అబ్బాయిలకు సమాన అవకాశములు, హక్కులు మరియు బాధ్యతలను కల్పించడము. సమానత్వము అనగా ఇద్దరూ ఒకటేనని అర్థం కాదు. స్త్రీగా పుట్టిన లేదా పురుషునిగా పుట్టిన వారిరువురికి సమాన అవకాశములు, హక్కులు సమాజంలో చట్టం ద్వారా యివ్వబడతాయి. అంతేగాక వారి ఆసక్తులు, అవసరములు మరియు ప్రాధాన్యతలు సమానంగా, విడివిడిగా పరిగణనలోనికి తీసుకొనబడతాయి.

[13] ibid.

**జెండర్ యీక్విటి** అనగా దేని ద్వారా లింగ సమానత్వమును సాధించగలమో దానిని తెలియజేస్తుంది. ఒక ప్రతిపత్తి ఒక మూలాధారము. స్త్రీ పురుషుల అవసరములు మరియు దృక్పధాల ప్రకారం స్త్రీ పురుషులు, అమ్మాయి అబ్బాయిలకు చట్టం ద్వారా సమానగౌరవం యివ్వబడాలి. వీరువురికి సమాన గౌరవం అన్ని చట్ట సంబంధిత వ్యవహారాల్లో ప్రదేశాల్లో, అంశాలులో పెట్టేందుకు ప్రత్యేకమైన చర్యలను చేపట్టాలి. వీటియందు ఎటువంటి చారిత్రాత్మక సంకుచితాలు, సాంప్రదాయ బంధాలు, సామజిక ప్రతిబంధకాలు వుండరాదు.

**జెండర్ గుర్తింపు** అనగా ఒకనిని తానే గుర్తించుకొనుట, ఒకనిని గూర్చిన అభిప్రాయాన్ని తనకు తానే చేసుకొనుట, స్త్రీగాను, పురుషునిగాను, అమ్మాయి అబ్బాయిగాను నున్నదానిని ఇది చూపిస్తుంది. వారివారి లక్షణాలు వారివారి ప్రత్యేక పరిస్థితిని ఇది తెలియపరుస్తుంది.

**జెండర్ న్యాయము** అనగా మగవారికి స్త్రీలకు వారి ఆత్మగౌరవాన్ని కాపాడుచు పెంపొందింప చేస్తుంది. స్త్రీ పురుషులు దేవుని స్వరూపమున సృజించబడి, సృష్టికి కావలి వారుగా సహబాధ్యతలను కలిగియున్నారు. వీరువురి స్థానము అన్నింటిలో సమానము. వీరివీరి సంబంధాలలో శక్తి సమతూకము కలిగియున్నారు. అనగా ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ కాదు. ఒకడు ఆధిపత్యం చేస్తే మరొకరు బానిసత్వం చేయరు. వీరివురి మధ్య ఎటువంటి లింగ విచక్షణ చూపరాదు.

[14] ibid.

[15] ibid.

**జెండర్ పరివాహకము:** ఏదైనా ఒక కార్యాచరణ పథకాన్ని చేపట్టినపుడు దాని ప్రారంభం నుండి ముగింపు వరకు లింగవిబేధం చూపకుండా యిరువురిని పరివాహకంగా నియోగిస్తుంది.

స్త్రీ మరియు పురుషుల అవసరాలు, అనుభవాలు సంకీర్ణ పరుచు విధానంలో రూపొందించి, అమలు చేయుట, లక్ష్యాన్ని నెరవేర్చు దిశగా నడిపించుట, అన్ని రాజకీయ, ఆర్థిక సాంఘిక రంగాలలో పథకాలలో మరియు కార్యక్రమాలలో స్త్రీ సమాన ప్రయోజనాలను పొందేట్లుగా అసమానతలు నిర్మూలించబడేలా జరిగించు వ్యూహారచనే లింగ పరివాహక సిద్ధాంతము. దీని అంతిమ గమ్యం లింగ సమానత్వమును సాధించుటయే. (1997 యు ఎన్ ఎకానమిక్ అండ్ సోషల్ కౌన్సిల్, ఇసిఒఎన్ఒసి ఆధారంగా)

**జెండర్ సెన్సువిటీ:** అన్నిరంగాలలోని అన్ని కార్యక్రమాల మధింపు విధానంలో అమలు చేయుట, రూపొందించుట యందు స్త్రీ పురుషుల విధులు పాత్రలు, విభిన్నమైన అవసరాల యెడల సమగ్రమైన అవగాహన కలిగియుండుట.

[16] At www.un.org/womenwatch/osagi/intergovernmentalmandates.htm

[17] Act Alliance, op.cit. (note 12)

స్త్రీ పురుషుల మధ్య జన్యుసంబంధమైన విబేధమును లింగము తెలియపరుస్తుంది. లింగపరమైన విబేధము వారివారి శరీర ఆకృతి పరిస్థితికి సంబంధించియుండి జన్యుసంబంధంగా వాటి విధులను చేస్తుంది.

**సెక్సు డిస్ఏగ్రిగేటెడ్ డాటా:** స్త్రీ పురుషుల మధ్య అమ్మాయి అబ్బాయిల మధ్య విబేధ మును గణాంక సమాచారము, సంఖ్యా పరంగా తెలుపుతుంది.

**స్త్రీల నియామకం:** లింగ ఆధారితమైన శక్తియందు మార్పు తీసుకొని రావడానికి స్త్రీల నియామకం అనే సిద్ధాతం స్థాపించబడింది. స్త్రీలు తలయొగ్గి, మరుగున వుండి పురుషు లకు లోబడి యుండరాదనే అవగాహనను ఇది చైతన్య పరుస్తుంది. మరియు స్త్రీలందరూ ఒక సమూహంగా వారి సామర్థ్యశక్తిని చూపిస్తూ స్త్రీల నియామకం సమన్యాయ సాధనను చేయాలి. చరిత్రలో జరిగిన అన్యా యాల కారణంగా స్త్రీలు మరుగున పెట్టబడి, విచక్షణకు గురి అయ్యారు. ఈ నాటి స్త్రీ ఒక వ్యక్తిగాను మరియు స్త్రీల సమూహశక్తిగాను స్త్రీల ఉద్యోగ నియమకం సాధనకై ప్రత్యేక దృష్టిని సాదించాల్సిన అవసరము ఈనాడు కూడా వుంది. కొన్ని దేశాల ప్రభుత్వ చట్టాలు స్త్రీ నియామకాన్ని శాసన బద్ధం చేసాయి. కాని క్రైస్తవ సంఘమునందు మరియు వ్యవస్థలలో యిది యింకా లోటుగానే వుంది. స్త్రీలు ఆత్మ విశ్వాసాన్ని మరియు ఆత్మ గౌరవాన్ని పొందేందుకు మరియు తద్వారా ఫలించు సామాజిక మార్పు నిమిత్తము ఈ సిద్ధాంతాన్ని ప్రోత్సహించాలి, తప్పక అమలు చేయించాలి. వీరు చట్టాన్ని చేయు మరియు నిర్ణయాలను తీసుకొను సభలలోను విభా గములయందు సమాన సంఖ్యగా నియా మకం కావాలి. స్త్రీల నియామకం ద్వారా వచ్చు ఏకత్వపు భావం ద్వారా సమాజ ములు, దేవాలయాలు సంఘాలు ప్రగతిశీల విధానంలో వర్థిల్లుతాయి.

[18] ibid.

[19] ibid.

# స్త్రీ సమన్యాయ వనరుల కొరకు ఈ దిగువ అడ్రసులను సంప్రదించగలరు.

***ACT***
**www.**actalliance.org/resources/policies-and-guidelines/gender/ACT%20Gender%20Policy%20approved%20by%20GB%2006%20Sept%202010.pdf.view

***APRODEV***
**www.**aprodev.eu/index.php?option=com_content&view=article&id=69&itemid=29&lang=en

***CARE*** *International*
http://gender.care2share.wiki-spaces.net/CARE+International+Gender+Policy

***International Federation of Red Croos and Red Crescent Socities (ICRC) :***
**www.**ifrc.org/Global/Governance/Policies/gender-policy-en.pdf

***International Labour Organisation (ILO)***
**www.**ilo.org/public/english/region/asro/mdtmanila/training/unit1/harvrdfw.htm

***National Council of the Churches of Christ in the USA (NCCC)***
**www.**ncccsa.org/padfs/gender-4web.pdf

***UN Habitat***
http://ww2.unhabitat.org/pubs/genderpolicy/role.htm

***United Nations Development Programme (UNDP)***
http://hrba.undp.sk/index.php/assessment-analysis-and-planning/gender-assessment/gender-checklist

***World Health Organisation (WHO)***
www.who.int/entity/gender/mainstreaming/Gender_Manual_Glossary.pdf

© ది లూథరన్ వరల్డ్ ఫెడరేషన్ 2013

ఎడిటర్ : ఎలైని న్యూనెన్‌ఫెల్‌డెట్

రూపకల్పన : కమ్యూనికేషన్ సర్వీసెస్
డిపార్ట్‌మెంట్ ఫర్ థియోలజీ అండ్
పబ్లిక్ విట్‌నెస్

ఫోటోలు : © బార్బరా రోబ్రా మరియు
©ది లూథరన్ వరల్డ్ ఫెడరేషన్

ప్రచురణ : **ది లూథరన్ వరల్డ్ ఫెడరేషన్ –**
**ఎ కమ్యూనియన్ ఆఫ్ చర్చెస్**
డిపార్ట్‌మెంట్ ఫర్ థియోలజీ మరియు
పబ్లిక్ విట్‌నెస్
ఉమెన్ ఇన్‌చార్జ్ అండ్ సొసైటీ
రూట్ డి ఫెర్నీ 150
పోస్ట్‌బాక్స్ 2100
1211 జెనీవా, 2 స్విట్జర్లాండ్

స్విట్జర్లాండ్ నందు ముద్రించబడినది

ఐ ఎన్.బి.ఎన్ 978 –2–940459–31–5

info @ lutheran world.org

తర్జుమా : రెవ. డా।। మల్లిపూడి మార్టిన్ లూథర్ (రాజమండ్రి)
M.Th.,M.Phil., Ph.D.
సెల్ : 09505760030

# విషయ సూచిక

ముందుమాట .................................................... 1

స్త్రీ సమన్యాయ మార్గాన కలిసి నడుచుట
బోధనాత్మక ప్రయాణం .......................................... 2

లేఖనాత్మ పునాది మరియు విశ్లేషణాత్మకమైన బోధ............ 4

ఎల్.డబ్లుయు ఎఫ్ స్త్రీ సమన్యాయ రాజనీతి సూత్రాలు........ 13

ఎల్.డబ్లుయు ఎఫ్ స్త్రీ సమన్యాయ రాజనీతి విధానం ......... 14

సాంకేతిక పదములు వాటి అర్థాలు .............................. 37

ఫర్‌ధర్ ఆన్‌లైన్ జండర్ పోలసీ రిసోర్సస్...................... 40